స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 68 | సోమవారం, 27 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 68 | MONDAY, JULY 27, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


సెమీకండక్టర్ మిషన్–2.0లో తెలంగాణకు ప్రాధాన్యం ఇవ్వాలి

• మంత్రి శ్రీధర్‌బాబు

2

## పరీక్షా విధానంలో సంస్కరణలకు..


# హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్

## నందన్ నీలేకని నేతృత్వంలో ఏర్పాటు.. ప్రధాని మోదీ ప్రకటన

• టాస్క్‌ఫోర్స్‌లో ఇస్రో మాజీ చీఫ్ సోమనాథ్ సహా ఐదుగురు సభ్యులు

• దెబ్బతిన్న మోదీ ఇమేజ్‌ను బాగు చేసుకునే హైపవర్డ్ యత్నమిది: కాంగ్రెస్





**న్యూఢిల్లీ, జూలై 26:** పదేపదే ప్రశ్న పత్రాలు లీక్ అవుతుండడంపై విద్యార్థి లోకం గళమెత్తుతుండడంతో.. పరీక్షా విధానంలో సంస్కరణల దిశగా కేంద్రం కీలక ముందడు గు వేసింది. ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు, ఆధార్ రూపకర్త నందన్ నిలేకణి నేతృత్వం లో ఈ అంశంపై హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏ ర్పాటు చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆ దివారం ఇన్‌స్టాగ్రామ్ వీడియో ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. దేశ పరీక్షా వ్యవ స్థను మరింత పారదర్శకంగా, విశ్వసనీయం గా, టెక్నాలజీ ఆధారిత వ్యవస్థగా మార్చడా నికి తీసుకోవాల్సిన చర్యలను ఈ టాస్క్‌ఫో ర్స్ సిఫారసు చేస్తుందని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ అనంతరం విద్యార్థుల ప్రయోజ నాలను కాపాడేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీ సుకుందని గుర్తుచేసిన ప్రధాని.. సంస్కరణల ద్వారా పరీక్షా వ్యవస్థను మరిం త బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తామని చెప్పారు. ''విద్యార్థుల సంక్షేమం కోసం భారత ప్రభు త్వం ఇప్పటికే పలు చర్యలు తీసుకుంది. స్టూడెంట్స్ భవిష్యత్తుతో ఆడుకు న్నవారు ఇప్పటికే జైళ్లలో మగ్గుతున్నారు. ఇప్పటికే మేం ఫాస్ట్‌ట్రాక్ కోర్టు లను ఏర్పాటు చేశాం. సోమ వారం పార్లమెంటులో.. అత్యంత కఠినమైన నిబంధనలతో కొత్త చట్టం తెచ్చేందుకు సిద్ధమవుతు న్నాం'' అని మోదీ తాజా వీడియో సందేశంలో వివరించారు. ప్రభు త్వం తక్షణ చర్యల గురించి మా త్రమే కాకుండా.. దీర్ఘకాలంలో చేపట్టాల్సిన సంస్థాగత సంస్కర ణల దిశగా కృషి చేస్తోందని చెప్పారు. మిగతా 2లో..

# బంగారు చాను

• వెయిట్‌లిఫ్టింగ్‌లో రికార్డు • ప్రదర్శనతో మీరాబాయి చానుకు స్వర్ణం • కామన్వెల్త్ క్రీడల్లో భారత్ ఖాతాలో తొలి పసిడి

• మరో లిఫ్టర్ రిషికాంత్‌కు రజతం

2 లో..





## జై జవాన్.. జై కిసాన్

# జై యువ



## భవిష్యత్తు నినాదం ఇదే కావాలి

• రాజకీయాల్లో యువశక్తి భాగస్వాములవ్వాలి

• ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల వయోపరిమితి తగ్గింపుపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాలి

• జాతీయ మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్రను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ''జై జవాన్–జై కిసాన్–జై యువ'' అనే నూతన నినాదాన్ని ప్రతిపాదించారు. శాసనసభలు, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయోపరిమితిని ప్రస్తుతం ఉన్న 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్‌లో జాతీయ మీడియా ప్రతినిధులతో మిగతా 2లో..



## ఉత్తర తెలంగాణకు గేమ్‌చేంజర్‌గా ఆదిలాబాద్ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్

• రూ.2,278.14 కోట్లకు పరిపాలనా అనుమతి

• 2,009 ఎకరాల్లో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు

• వేలాది మందికి ఉపాధి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

2 లో..

## విద్యార్థులపై జరిగిన దాడికి

# బాధ్యులెవరు ?



• జులై 20న నిరసనల్లో విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు రాహుల్ గాంధీ లేఖ

• పెల్లెట్ గన్స్ వినియోగానికి అనుమతి ఇచ్చింది ఎవరో వెల్లడించాలని డిమాండ్



**న్యూఢిల్లీ, జులై 26:** ఢిల్లీలో జులై 20న శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యా ర్థులపై జరిగిన పోలీసుల చర్యల గురించి కేంద్రంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. నిరసనకారు లపై జరిగిన అమానుష దాడికి బాధ్యులెవ రో వెల్లడించాలని అన్నారు. పెల్లెట్ గన్స్ వంటి ప్రాణాంతక ఆయుధాల వినియోగాని కి ఎవరు అనుమతి ఇచ్చారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మే రకు శనివారం అమిత్‌షాకు లేఖ రాశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతియుత నిర సన ప్రతి పౌరుడి హక్కని, అలాంటి నిరసన కారుల భద్రతను కాపాడుతూ వారి సమస్య లను చర్చల ద్వారా పరిష్కరించడం ప్రభు త్వ బాధ్యత అని రాహుల్ గాంధీ పేర్కొన్నా రు. విద్యార్థులు న్యాయమైన, జవాబుదారీ తనం కలిగిన విద్యా వ్యవస్థను కోరుతూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారని రాహుల్ గాంధీ తెలిపారు. అయితే వారి గొంతును వినాల్సిన బదులు భద్రతా బలగా లు విచక్షణారహితంగా బలప్రయోగానికి పాల్పడ్డాయని ఆరోపించారు. టియర్‌గ్యా స్‌తో పాటు ప్రాణాంతక ఆయుధాలు కూడా ఉపయోగించారని పేర్కొన్నారు. ఈ ఘట నల్లో వందలాది మంది తీవ్రంగా గాయపడ్డా రని రాహుల్ గాంధీ అన్నారు. మహిళా విద్యార్థులపై కూడా పోలీసులు దాడులకు పాల్పడ్డారని, వారిని అవమానించే విధంగా ప్రవర్తించారంటూ ఆరోపించారు. అత్యంత ఆందోళనకరమైన విషయం పెల్లెట్ గన్స్ వినియోగమేనని రాహుల్ గాంధీ పేర్కొన్నా రు. మీడియా, సామాజిక మాధ్యమాల్లో వెలువడిన కథనాల మిగతా 2లో..

## కాల్చి చంపుతామనడం

# రాజ్యాంగమా ?

• విద్యార్థులను దేశద్రోహులంటారా? • బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి • బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):





నీట్ పరీక్ష పత్రాల లీకేజీపై దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థుల ఉద్యమానికి కేంద్ర ప్రభు త్వం తలవంచాల్సి వచ్చిందని, విద్యార్థుల పోరాట స్ఫూర్తి ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డా. శ్రవణ్ దాసోజు పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల నిరసనలను విదేశీ కుట్రగా చిత్రీకరించడం, వారిని పాకిస్తానీలు, విదేశీ కీలుబొమ్మలుగా అభివర్ణించడం ప్రజాస్వామ్యాన్ని అవమానప రచడమేనని విమర్శించారు. విద్యార్థులపై ఇలాంటి వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెం టనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాం డ్ చేశారు. నీట్ లీకేజీపై ప్రశ్నించిన విద్యార్థులను అణచివేసే ప్రయత్నం చేయడం రాజ్యాంగ విరుద్ధమని దాసోజు అన్నారు. నిర సన తెలిపితే కాల్చి పడేస్తారు అనే వ్యాఖ్యలు చేయడం భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమ ని పేర్కొన్నారు. విదేశీ చట్టాల గురించి మా ట్లాడేవారు, సౌదీ అరేబియాలో పేపర్ లీక్ చేసిన వారికి కఠిన శిక్షలు ఉంటాయని చెబు తుంటే, అదే తర్కంతో లీకేజీకి బాధ్యులైన వా రిపై కూడా అలాంటి చర్యలు తీసుకోవాలా అని ప్రశ్నించారు. మిగతా 2లో..

## రక్షణ ఉత్పత్తులు, ఎగుమతుల్లో

# కొత్త శిఖరాలకు భారత్

• కార్గిల్ వార్‌లో దేశ సైనికులు వీరోచితంగా పోరాడారని కితాబు

• మన్ కీ బాత్‌లో ప్రని నరేద్ర మోడీ ప్రసంగం



**న్యూఢిల్లీ, జులై 26:** భారత్ ఒక విశ్వస నీయమైన ప్రపంచ రక్షణ భాగస్వామిగా ఎదుగుతోందని నరేంద్ర మోదీ తెలిపారు. దేశం తన రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకుంటూనే ఉందన్నారు. అలాగే నేడు యావత్ దేశం కార్గిల్ విజయ్ దివస్ జరు పుకుంటున్న సందర్భంగా కార్గిల్ యుద్ధం లో శత్రువులతో వీరోచితంగా పోరాడిన భా రత సైనికులకు ఘన నివాళులు అర్పించా రు. 1999లో పాకిస్థాన్‌తో జరిగిన సంఘ ర్షణలో కఠిన వాతావరణ పరిస్థితులు, శత్రువు నుంచి సవాళ్లు ఎదురైనప్పటికీ దేశ సైనికులు అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శిం చారని కొనియాడారు. కార్గిల్ విజయ్ దివస్ దేశానికే గర్వకారణమని పేర్కొన్నా రు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ సాయుధ దళాలు ప్రదర్శించిన అసాధారణ ధైర్యసా హసాలను కార్గిల్ విజయ్ దివస్ అందరికీ గుర్తుచేస్తుందని అన్నారు. ఆదివారం ప్రసా రమైన 136వ మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ నెల (జులై)లో డీఆర్‌డీఓ పినాకా దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్‌ను విజయవంతంగా పరీక్షిం చిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఈ విజయం వెనుక భారత శాస్త్రవేత్తలు, ఇం జనీర్ల సమష్టి కృషి ఉందని అభిప్రాయప డ్డారు. కేవలం రెండు, మూడు రోజుల క్రిత మే డీఆర్‌డీఓ కుశ క్షిపణిని కూడా సక్సెస్ ఫుల్‌గా పరీక్షించిందని తెలిపారు. కొన్ని రోజుల క్రితం మిగతా 2లో..

# వైసీపీ ట్రాప్‌లో పడొద్దు

## తెలుగుదేశం పార్టీ నేతల తీరుపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం

విజయవాడ, (వార్త వేదిక సూర్య):

తెలుగుదేశం పార్టీ నేతల తీరుపై ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, వైసీపీ నాయకుడు అంబటి రాంబాబుతో కలిసి వేదిక పంచుకోవడంపై సీఎం తీవ్ర స్థాయిలో సీరియస్ అయ్యారు. ఆదివారం నిర్వహించిన పార్టీ టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ నేతలు, ప్రజాప్రతినిధులకు ఆయన పలు కీలక సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. వైసీపీ తీరును తీవ్రంగా తప్పుబట్టిన చంద్రబాబు, ఆ పార్టీని గొడ్డలి పార్టీగా అభివర్ణిస్తూ అది ఒక విష వృక్షం లాంటిదన్నారు. ఈ విషయాన్ని ప్రతి తెలుగుదేశం నాయకుడు, కార్యకర్త ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు. నిత్యం కులాలు, మతాల పేరుతో విద్వేషాలు రగిలించడమే వైసీపీ ఏకైక అజెండా అని, ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు వారు నిరంతరం కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వైసీపీ నాయకులతో వేదికలు పంచుకోవద్దని, వారి ట్రాప్‌లో పడొద్దని చంద్రబాబు పార్టీ శ్రేణులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. రాజకీయ వివాదాలకు దూరంగా ఉంటూ, మన పూర్తి దృష్టి రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంపైనే ఉండాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగడమే పార్టీ నాయకుల ప్రధాన ధ్యేయమని సీఎం తేల్చి చెప్పారు.





## విద్యార్థుల విజయాన్ని సీఎం తన ఖాతాలో వేసుకోవడం సిగ్గుచేటు

• తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

2 లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 68
సోమవారం 27 జులై, 2026

# బంగారు చాను

**గ్లాస్గో:** స్టార్ వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను.. కామన్వెల్త్ క్రీడల్లో దేశానికి తొలి స్వర్ణ పతకాన్ని అందించింది. మహిళల 48 కిలోల విభాగంలో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన డిఫెండింగ్ చాంప్ చాను.. రికార్డు ప్రదర్శనతో పసిడి పట్టేసింది. మీరాకు ఇది వరుసగా మూడో కామన్వెల్త్ స్వర్ణం. 2018, 2022 క్రీడల్లోనూ ఆమె పసిడి పతకాలను ముద్దాడింది. రెజ్లర్లు సుశీల్ కుమార్ (2010, 2014, 2018), వినేశ్ ఫొగట్ (2014, 2018, 2022) తర్వాత కామన్వెల్త్ క్రీడల్లో హ్యాట్రిక్ స్వర్ణాలు నెగ్గిన భారత అథ్లెట్‌గా మీరా చరిత్ర సృష్టించింది. ఇక పురుషుల వెయిట్ లిఫ్టింగ్ 60 కిలోల విభాగంలో రిషికాంత సింగ్ రజతం సాధించాడు. దీంతో క్రీడలకు నాలుగో రోజైన ఆదివారం భారత్‌కు 2 పతకాలు లభించాయి. ఓవరాల్‌గా భారత్ ఖాతాలో మొత్తం 3 పతకాలు చేరాయి. శనివారం పారాలిఫ్టర్ ఝుండూ కుమార్ కాంస్యం నెగ్గిన సంగతి తెలిసిందే.

మీరా రికార్డు ప్రదర్శన: ఒలింపిక్ పతక విజేత మీరాబాయి మొత్తంగా 190 (స్నాచ్‌లో 85 కి.+ క్లీన్ అండ్ జర్క్‌లో 105 కి) కిలోలు ఎత్తి రికార్డు ప్రదర్శనతో బంగారు పతకాన్ని సొంతం చేసుకొంది. తొలుత స్నాచ్‌లో 85 కిలోలు ఎత్తి కామన్వెల్త్ గేమ్స్ రికార్డు నెలకొల్పింది. ఇక.. క్లీన్ అండ్ జర్క్‌లోనూ సత్తా చాటుతూ 105 కిలోల బరువు ఎత్తి కామన్వెల్త్ గేమ్స్ పరంగా సరికొత్త రికార్డు సాధించింది. నైజీరియా లిఫ్టర్ రుస్త్ ఎన్‌యోంగ్ 168 (75+93) కిలోలతో రజతం, మలేసియాకు చెందిన ఇరిన్ జేన్ 167 (77+90) కిలోలతో కాంస్యం నెగ్గారు.

### మరో లిఫ్టర్ రిషికాంత్‌కు రజతం

గాయంతో ఇబ్బంది పడుతున్నా కూడా అద్భుత పోరాటంతో రిషికాంత సింగ్ పతకం నెగ్గడం విశేషం. అతను 60 కిలోల విభాగంలో మొత్తం 264 (121+143) కిలోల బరువుఎత్తి రెండో స్థానంతో రజతం అందుకున్నాడు. స్నాచ్‌లో 121 కిలోలు లిఫ్ట్ చేసి నయా గేమ్స్ రికార్డు నెలకొల్పిన రిషికాంత.. క్లీన్ అండ్ జర్క్‌లో 143 కిలోలు ఎత్తాడు. మలేసియా లిఫ్టర్ మహ్మద్ అనిక్ 273 (121+152) కిలోలతో గేమ్స్ రికార్డుతో స్వర్ణం సాధించాడు. కెన్యా లిఫ్టర్ జోషువా అముంగ 260 (115+145) కిలోలతో కాంస్యం కైవసం చేసుకున్నాడు. ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ పురుషుల ఆల్‌రౌండ్ ఫైనల్లో తపన్ మొహంతి 70.100 పాయింట్లతో 15వ స్థానంలో నిలిచాడు.



# ఇది ఆరంభమే

- చేయాల్సిన ప్రయాణం మిగిలే ఉంది
- విద్యలో పారదర్శకత, ప్రభుత్వ బడుల బలోపేతం లక్ష్యంగా పనిచేస్తాం
- 37 రోజుల ఉద్యమంలో ఒత్తిడికి గురయ్యా
- ప్రధాన్ రాజీనామాతో ప్రశాంతంగా నిద్రించా
- నా మద్దతుదారులు, విమర్శకులకూ కృతజ్ఞతలు
- టైఫాయిడ్ సోకడంతో ఇంటికి తిరిగొచ్చేశాను
- జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల్ని కలవలేకపోయా: అభిజిత్ దీప్కే

**న్యూఢిల్లీ, జూలై 26:** ఇది ఆరంభం మాత్రమేనని, చేయాల్సిన ప్రయాణం మిగిలే ఉందని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు, జంతర్‌మంతర్ ఉద్యమ నేత అభిజిత్ దీప్కే వెల్లడించారు. విద్యావ్యవస్థలో పారదర్శకత, స్థోమతతో నిమిత్తం లేకుండా అందరికీ అందుబాటులో చదువు, బలమైన ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీకిగాను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ 37 రోజులపాటు సీజేపీ ఉద్యమించిన విషయం తెలిసిందే. ప్రధాన్ శనివారం రాజీనామా చేయడంతో ఉద్యమ ప్రధాన డిమాండ్ నెరవేరింది. దీంతో, కాక్రోచ్‌ల తదుపరి కార్యాచరణ ఏమిటనే ఆసక్తి అందరిలో నెలకొంది. దీనిపై దీప్కే ఆదివారం స్పందించారు. ఉద్యమం నడిచినన్ని రోజులూ బాగా ఒత్తిడికి గురయ్యానని, సమయం కష్టంగా గడిచేదని 'ఎక్స్'లో తెలిపారు. ''రాత్రి (ఆదివారం) నా గదిలో ప్రశాంతంగా నిద్రపోయాను. రేపు ఏమవుతుందో, సాయంత్రం వరకు ఎలా గడుస్తుందోననే ఆందోళన తొలగిపోయింది.'' అని పేర్కొన్నారు. ఉద్యమకాలంలో తనకు మద్దతుగా దేశం నలమూలల నుంచి వచ్చి.. చివరిదాకా వెంట నిలబడిన మద్దతుదారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమాన్ని విమర్శించినవారికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరింత మెరుగ్గా పనిచేసేందుకు వారి విమర్శలు తమకు దోహదపడ్డాయన్నారు. ''ఇది మనకు (మద్దతుదారులను ఉద్దేశించి) ఆరంభమే. ఉద్యమం మొదలైన నాటినుంచీ నేను మీకిదే చెబుతున్నా. కాక్రోచ్ జనతా పార్టీ ఇంకా చాలానే ప్రయాణం చేయాల్సి ఉంది.'' అని తెలిపారు. ప్రధాన్ రాజీనామా తర్వాత జంతర్‌మంతర్‌లో తన కోసం వేచిచూసిన వారిని కలుసుకొని, కృతజ్ఞతలు తెలపలేకపోయానని, ఇందుకు తనను క్షమించాలని దీప్కే కోరారు. టైఫాయిడ్ సోకి, 101 డిగ్రీల జ్వరం తగలడంతో తాను ఇంటికి తిరిగొచ్చేశానని తెలిపారు.



# సెమీకండక్టర్ మిషన్–2.0లో తెలంగాణకు ప్రాధాన్యం ఇవ్వాలి

## మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జులై 26 (వార్త వేదిక సూర్య):** భారత్‌ను ప్రపంచ సెమీకండక్టర్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్‌ఎం)–2.0లో తెలంగాణకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశంలోనే అగ్రగామి సెమీకండక్టర్ చిప్ డిజైన్ కేంద్రంగా, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీలు) ప్రధాన నిలయంగా హైదరాబాద్ ఎదిగిందని, సెమీకండక్టర్ తయారీ పెట్టుబడులకు తెలంగాణ సహజ ఎంపికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. బెంగళూరులో నిర్వహించిన రైజింగ్ భారత్ సమ్మిట్–సౌత్ ఎడిషన్ చర్చాగోష్టిలో పాల్గొన్న మంత్రి, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, నిపుణులైన మానవ వనరులు, పెట్టుబడిదారులకు అనుకూల విధానాలు, 21 రోజుల్లో పరిశ్రమలకు అనుమతులు ఇచ్చే సింగిల్ విండో వ్యవస్థ తెలంగాణను పెట్టుబడులకు అత్యంత అనుకూల రాష్ట్రంగా నిలబెట్టాయని తెలిపారు. ప్రపంచంలోని ప్రముఖ సెమీకండక్టర్ డిజైన్ సంస్థలు హైదరాబాద్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, చిప్ డిజైన్, కృత్రిమ మేధ, సైబర్ భద్రత, అధునాతన ఎలక్ట్రానిక్స్ రంగాల్లో రాష్ట్రం బలమైన పునాదిని ఏర్పరుచుకుందని వివరించారు. తెలంగాణ ఇప్పటికే సెమీకండక్టర్ డిజైన్, ఎలక్ట్రానిక్స్, ఆవిష్కరణల రంగాల్లో తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని, ఈ బలాన్ని గుర్తించి ఇండియా సెమీకండక్టర్ మిషన్–2.0లో రాష్ట్రానికి తగిన ప్రాధాన్యం కల్పించాలని శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న జీసీసీ కేంద్రాల్లో ఒకటిగా నిలిచిందని, భవిష్యత్తులో ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలను కూడా జీసీసీలు, కృత్రిమ మేధ ఆధారిత పరిశ్రమలు, అధునాతన తయారీ కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణకు ప్రాధాన్యం కల్పించడం ద్వారా ప్రపంచ సెమీకండక్టర్ రంగంలో భారత్ లక్ష్యాల సాధన మరింత వేగవంతం అవుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

# కాల్చి చంపుతామనడం రాజ్యాంగమా?

(మొదటి పేజీ తరువాయి)

ఇది భారత రాజ్యాంగం అమలులో ఉన్న దేశమా లేక నియంతృత్వ పాలన నడుస్తోందా అని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భాగవత్ యువత ప్రశ్నలను ప్రేమతో వినాలని, వారితో సంభాషించాలని సూచించిన విషయాన్ని గుర్తు చేసిన దాసోజు, అదే సిద్ధాంతా న్ని అనుసరిస్తున్నామని చెప్పుకునే బీజేపీ నాయకులు మాత్రం విద్యార్థులపై కాల్పులు, బుల్డోజర్ల భాష మాట్లాడటం దురదృ ష్టకరమన్నారు. కేటీఆర్ నేతృత్వంలో జరిగిన బీఆర్‌ఎస్ దీక్షలో విద్యార్థుల ఆవేదనను ప్రత్యక్షంగా చూశానని, ఈ తరం అన్యాయాన్ని ప్రశ్నించే తరం అని అన్నారు. నీట్ అంశం కేవలం పరీక్షకు మాత్రమే సంబంధించినది కాదని, పాలకుల వైఫల్యాలపై విద్యార్థి సమాజం వ్యక్తం చేస్తున్న ఆవేదనకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజల ఓటుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ఉందని, విద్యార్థులను దేశద్రోహులుగా ముద్ర వేయడం సరికాదని స్పష్టం చేశారు.

# పరీక్షా విధానంలో సంస్కరణలకు.. హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్

(మొదటి పేజీ తరువాయి)

''మనం భవిష్యత్తు గురించి కూడా ఆలోచించాలి. మన పరీక్షా వ్యవస్థ విశ్వసనీయంగా, పారదర్శకంగా ఉండాలి. టెక్నాలజీని గరిష్ఠంగా వినియోగించుకోవాలి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని.. అంతర్జాతీయంగా పేరొందిన సాంకేతిక నిపుణుడు నందన్ నిలేకనీ నేతృత్వంలో పరీక్షావిధానంలో సంస్కరణల నిమిత్తం ఒక హై–పవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని మేం నిర్ణయించాం'' అని మోదీ పేర్కొన్నారు. భవిష్యత్తులో నిర్వహించే పరీక్షల విశ్వసనీయతను మరింత మెరుగుపరచేందుకు.. ఆ టాస్క్‌ఫోర్స్ చేసే సిఫారసులను వీలైనంత త్వరగా అమలుచేస్తామన్నారు. కాగా.. మోదీ ప్రకటించిన హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌పై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ఇది పేపర్‌లీక్ విషయంలో దారుణంగా దెబ్బతిన్న ప్రధాని మోదీ ఇమేజ్‌ని బాగుచేసుకునేందుకు చేస్తున్న హై–పవర్డ్ ప్రయత్నం అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ఎద్దేవా చేశారు. 2024 జూన్‌లో సైతం.. నీట్ సహా పలు పరీక్షల నిర్వహణలో విఫలమైన మోదీ సర్కారు డాక్టర్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలో ఒక హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. మళ్లీ 2026 జూలైలో కూడా నీట్ సహా పలు పరీక్షల నిర్వహణలో విఫలమై హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను నియమించిందంటూ మోదీ సర్కారు వైఫల్యాలపై 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. రాధాకృష్ణన్ కమిటీ చేసిన 101 సిఫారసులను



మోదీ సర్కారు ఇంకా అమలు కూడా చేయకముందే కొత్త కమిటీ వచ్చిందని వ్యంగ్యంగా అన్నారు. 2024, 2026 నడుమ మోదీ సర్కారు ఎన్‌టీఏకు ఫుల్‌టైమ్ డైరెక్టర్ జనరల్‌ను కూడా నియమించలేకపోయిందని దుయ్యబట్టారు.

### యువతకు సాధికారతే మా లక్ష్యం

దేశంలో యువతీ యువకులంతా ఆత్మవిశ్వాసం, ఆత్మనిర్భరతతో సాధికారత సాధించేలా చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని మోదీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం 'మై భారత్' ద్వారా చేపట్టిన వికసిత్ వైబ్రెంట్ విలేజ్ కార్యక్రమానికి ఎంపికైన 400 మంది యువతతో ప్రధాన మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదివారం మాట్లాడారు. నేటి యువతలో ఒంటరిగా (సోలో) ప్రయాణించడం ఓ ట్రెండ్‌గా మారుతోందని మోదీ అన్నారు. ఓ వ్యక్తి ప్రపంచంతోపాటు తనని తాను తెలుసుకునేందుకు సోలో ట్రావెలింగ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఒంటరిగా ప్రయాణం మొదలుపెట్టిన మీరంతా ఓ కుటుంబం అయ్యారని వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న యువతను ఉద్దేశించి అన్నారు. కాగా, భారతదేశ సరిహద్దుల్లో ఉన్న గ్రామాలను దేశ తొలి గ్రామాలనే భావన తీసుకురావడం, అక్కడి ప్రజలను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయడమే లక్ష్యంగా వికసిత్ వైబ్రెంట్ విలేజ్ కార్యక్రమాన్ని రూపొందించారు. ఆన్‌లైన్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన పోటీ ద్వారా దేశ నలమూలలుకు చెందిన 400 మంది యువతను ఈ కార్యక్రమానికి ఎంపిక చేశారు. వీరంతా జూన్ 4 నుంచి జూన్ 30 వరకు వికసిత్ వైబ్రెంట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని ఎంపిక చేసిన 74 గ్రామాల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

### టాస్క్‌ఫోర్స్‌లో ఎవరున్నారంటే..

నందన్ నిలేకణి: ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు, ఆ సంస్థ నాన్–ఎగ్జిక్యూటివ్ చైర్మన్

ఎస్.సోమనాథ్: ఇస్రో మాజీ చైర్మన్

తపన్ దేకా: ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ డైరెక్టర్

వి.కామకోటి: ఐఐటీ మద్రాస్ డైరెక్టర్

అనితా కర్వాల్: కేంద్ర విద్యాశాఖ మాజీ కార్యదర్శి

అమృత్‌లాల్ మీనా: లాజిస్టిక్స్ నిపుణుడు, 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి (బిహార్ క్యాడర్).

# జై జవాన్.. జై కిసాన్.. జై యువ


(మొదటి పేజీ తరువాయి)

జరిగిన సమావేశంలో ఆయన ఈ మేరకు కీలక ప్రతిపాదనలు వెల్లడించారు. యువశక్తే దేశ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్న ముఖ్యమంత్రి, ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న యువతకు రాజకీయ వ్యవస్థలోనూ సముచిత అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నేటి యువత 21 ఏళ్ల వయస్సులోనే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా సేవలందిస్తోందని, స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికవుతోందని, ప్రపంచస్థాయి సంస్థలకు నాయకత్వం వహిస్తోందని గుర్తు చేశారు. అదే సామర్థ్యం ఉన్న యువతకు శాసనసభలు, పార్లమెంట్‌లోనూ ప్రాతినిధ్యం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇటీవల నిర్వహించిన సీబీఎస్‌ఈ, నీట్, నెట్ తదితర జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణలో తలెత్తిన సమస్యలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు, వారి కుటుంబాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆందోళనల సందర్భంగా నమోదైన కేసులను సమీక్షించడంతో పాటు నష్టపోయిన కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించిన విషయాన్ని, 73వ, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయస్సును 21 ఏళ్లకు నిర్ణయించిన విషయాన్ని ప్రస్తావించిన ముఖ్యమంత్రి, అదే స్ఫూర్తితో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ వయస్సును 25 నుంచి 21 ఏళ్లకు, శాసనమండలి, రాజ్యసభ ఎన్నికల్లో పోటీ వయస్సును 30 నుంచి 25 ఏళ్లకు తగ్గించాలని ప్రతిపాదించారు. ఈ అంశంపై సమగ్ర చర్చ కోసం ఆగస్టులో తెలంగాణ శాసనసభ, శాసనమండలి సంయుక్త సమావేశాన్ని నిర్వహించి, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరించిన అనంతరం అధికారిక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే నియోజకవర్గాల పునర్విభజన, పార్లమెంట్ సీట్ల పెంపు, మహిళా రిజర్వేషన్‌తో పాటు ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయోపరిమితి తగ్గింపు అంశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యం మరింత పెరగడం దేశ భవిష్యత్తుకు అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు.

# విద్యార్థుల విజయాన్ని సీఎం తన ఖాతాలో వేసుకోవడం సిగ్గుచేటు

**హైదరాబాద్, జులై 26 (వార్త వేదిక సూర్య):** 36 రోజుల పాటు విద్యార్థులు అలుపెరగకుండా చేసిన ఉద్యమంతోనే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి, కేంద్రమంత్రి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. విద్యార్థుల పోరాట ఫలితంగానే వారి డిమాండ్లకు కేంద్రం అంగీకరించిందని, ఇది పూర్తిగా విద్యార్థుల ఘన విజయమేనని పేర్కొన్నారు. ఈ విజయాన్ని తమ ఖాతాలో వేసుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నించడం సిగ్గుచేటని ఆమె విమర్శించారు. ఈ మేరకు విడుదల చేసిన వీడియో సందేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వ వైఫల్యాలపై విద్యార్థులు ప్రశ్నిస్తారనే భయంతోనే ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ నాయకులు నగర వీధుల్లో ఊరేగింపులు నిర్వహించారని ఆరోపించారు. యువత, విద్యార్థుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు 21 ఏళ్లకే యువత పార్లమెంట్‌లో ఉండేలా బిల్లు తీసుకొస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కవిత వ్యాఖ్యానించారు. ముందుగా ఎన్నికల సమయంలో ఇచ్చిన 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, ఫీజు రీయింబర్స్‌మెంట్ హామీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. 21 ఏళ్లకే యువతకు పార్లమెంట్‌లో అవకాశం కల్పించాలనే ఆలోచనను స్వాగతిస్తున్నప్పటికీ, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కొత్త ప్రకటనలు చేయడం వల్ల యువత ప్రభుత్వం పట్ల విశ్వాసం పెట్టే పరిస్థితి లేదన్నారు. అసెంబ్లీలో ఏ బిల్లు పెట్టినా కేంద్రం వద్ద అది ఆమోదం పొందకుండా అంతర్గతంగా రాజీపడుతున్నారని, ముఖ్యంగా బీసీ బిల్లుపై ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రజలు గమనిస్తున్నారని కవిత ఆరోపించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రూ.1,000 కోట్లు ఇస్తామని ప్రకటించి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని మండిపడ్డారు. కొవ్వొత్తులు పట్టుకుని ఊరేగింపులు చేసినంత మాత్రాన ప్రభుత్వం వైఫల్యాలను యువత మర్చిపోదని, ఇకనైనా యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేకపోతే తెలంగాణ యువతే ప్రభుత్వాన్ని గద్దె దించుతుందని హెచ్చరించారు.

# ఉత్తర తెలంగాణకు గేమ్‌చేంజర్‌గా ఆదిలాబాద్ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్



**హైదరాబాద్, జులై 26 (వార్త వేదిక సూర్య):** ఉత్తర తెలంగాణ అభివృద్ధిలో మరో కీలక ముందడుగుగా ఆదిలాబాద్‌లో ప్రతిష్ఠాత్మక జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2,278.14 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేసినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టు వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. మొత్తం 2,009.23 ఎకరాల్లో చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో 1,609.23 ఎకరాలను భారత వైమానిక దళం అవసరాల కోసం, మరో 400 ఎకరాలను సివిల్ ఏవియేషన్ ఎన్‌క్లేవ్, ఎంఆర్‌ఓ కేంద్రం, కార్గో టెర్మినల్, హ్యాంగర్లు, భవిష్యత్ విస్తరణ అవసరాల కోసం కేటాయించనున్నట్లు వెల్లడించారు. భూసేకరణతో పాటు రహదారుల మళ్లింపు, 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ల తరలింపు, వాగుల మళ్లింపు, మిషన్ భగీరథ పైప్‌లైన్ల మార్పు, విద్యుత్ స్తంభాల తొలగింపు వంటి అన్ని అనుబంధ పనులకు అవసరమైన నిధులను కూడా పరిపాలనా అనుమతిలో చేర్చినట్లు మంత్రి వివరించారు. భారత వైమానిక దళం, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా అభివృద్ధి చేయనున్న ఈ ఎయిర్‌ఫీల్డ్ ద్వారా ఉత్తర తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులు, కార్గో రవాణా, పర్యాటకం, రక్షణ రంగాలకు విశేష ప్రోత్సాహం లభించడంతో పాటు వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాతో రాష్ట్ర ప్రభుత్వం సమన్వయం చేయడం వల్లే ఈ ప్రాజెక్టు సాధ్యమైందని మంత్రి పేర్కొన్నారు. భూసేకరణతో పాటు మౌలిక వసతుల మార్పిడి పనులన్నింటినీ 2026 డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు తెలిపారు. ప్రాంతీయ సమతుల అభివృద్ధే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని, ఆదిలాబాద్ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ ఉత్తర తెలంగాణ ఆర్థికాభివృద్ధికి గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

# రక్షణ ఉత్పత్తులు, ఎగుమతుల్లో కొత్త శిఖరాలకు భారత్

(మొదటి పేజీ తరువాయి)

ఐఎన్‌ఎస్ మహేంద్రగిరిని భారత నౌకాదళంలోకి ప్రవేశపె ట్టారని హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆధునిక యుద్ధనౌకను దేశంలోనే రూపకల్పన చేసి నిర్మించారని పేర్కొన్నారు. ఈ యుద్ధనౌక తయారీలో 75 శాతానికి పైగా స్వదేశీ పరికరాల ను ఉపయోగించారని, ఇది పెరుగుతున్న ఆత్మనిర్భర్ భారత్ బలానికి ప్రతీక అని అభివర్ణించారు. జులై 18న దేశ తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ విక్రమ్–1ను శ్రీహరికోటలో విజయ వంతంగా ప్రయోగించడంతో భారత్‌లోని ప్రతి పౌరుడు గర్వంతో ఉప్పొంగిపోయాడు. దేశ అంతరిక్ష రంగంలోని ఈ చరిత్రాత్మక ఘట్టానికి ప్రతి ఒక్కరూ సాక్షులుగా నిలిచారు. ప్రైవేట్ సంస్థ అభివృద్ధి చేసిన భారతదేశపు మొట్టమొదటి రాకెట్ ఇది. ఒకప్పుడు ఊహకు కూడా అందని దానిని మన యువ ఆవిష్కర్తలు నిజం చేసి చూపించారు. యువ ఆవిష్కర్తలు అద్భుతమైన నైపుణ్యం, ఫ్యాషన్‌ను కనబర్చారు అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ ఏడాది జులై 4న ప్రారంభించిన దేశవ్యాప్త క్యాచ్ ది రెయిన్ ప్రచారం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో వర్షపు నీటి సేకరణ, భూగర్భ జలాల పునరుజ్జీవనం, సంప్రదాయ జలాశయాల పునరుద్ధరణ, పెద్ద ఎత్తున మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. అలాగే గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌లో భారత అథ్లెట్స్ అద్భుతమైన ప్రదర్శన చేసి మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు పతకాలు గెలిచి దేశానికి గర్వకారణంగా నిలవాలని కోరారు. జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టైటిల్ గెలిచిన తొలి భారతీయురాలిగా నిలిచిన పీవీ సింధును మోదీ అభినందించారు. లండన్‌లోని లార్డ్స్‌లో చారిత్రక తొలి టెస్ట్ విజయాన్ని నమోదు చేసిన టీమ్‌ఇండియా మహిళల క్రికెట్ జట్టునూ ప్రశంసించారు. స్థానికంగా లభించే సహజ మట్టితో చేసిన విగ్రహాలను పూజించి గణేశ్ చతుర్థిని ఆనందంగా జరుపుకోవాలని దేశ పౌరులకు మోదీ పిలుపునిచ్చారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవమని, ఈ సందర్భంగా నేత కార్మికులకు ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది ఆగస్టు 15న ప్రతి ఇంటిలో జాతీయ జెండాను సగర్వంగా ఎగరవేయడం ద్వారా హర్ ఘర్ ప్రచారంలో పాల్గొనాలని కోరారు.

# విద్యార్థులపై జరిగిన దాడికి బాధ్యులెవరు?

(మొదటి పేజీ తరువాయి)

ప్రకారం పలువురు తీవ్ర గాయాలపాలయ్యారని, ఒక జర్నలిస్టు కూ డా గాయపడినట్లు తెలిపారు. పెల్లెట్ గన్స్ కారణంగా తీవ్రంగా గాయపడిన 19 ఏళ్ల విద్యార్థి సాహిల్ లోచబ్‌ను తాను పరామ ర్శించినట్లు రాహుల్ గాంధీ లేఖలో పేర్కొ న్నారు. ప్రస్తుతం అతడు తీవ్రమైన నొప్పితో బాధపడుతున్నాడని, ఒక కన్ను కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశా రు. ఢిల్లీలో విధులు నిర్వహించే భద్రతా బల గాలు చివరికి కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలోనే పనిచేస్తాయని గుర్తుచేసిన రాహు ల్ గాంధీ, ఈ ఘటనపై అమిత్ షాకు పలు ప్రశ్నలు సంధించారు. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ సహా ప్రాణాంతక బలప్రయోగానికి మీరు అనుమతి ఇచ్చారా? ఒకవేళ ఇవ్వకపోతే ఆదేశాలు జారీ చేసింది ఎవరు? సాధారణ దుస్తుల్లో కనిపిస్తూ లాఠీలతో విద్యార్థులపై దాడి చేసిన వ్యక్తులు పోలీసులు లేదా స్వచ్ఛంద కార్యకర్తలా? వారిని అక్కడ మోహరించేందుకు అనుమతి ఇచ్చింది ఎవరు? ఈ ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.






## గోల్కొండ తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జులై 26 ( వార్త వేదిక సూర్య ):
గోల్కొండ బోనాల జాతర సందర్భంగా కళా సిండికేట్ ఆధ్వర్యంలో గోల్కొండ బంజారా దర్వాజా వద్ద ఉన్న హనుమాన్ మందిర్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన గోల్కొండ తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ హాజరైయ్యారు. మాజీ కౌన్సిలర్ మక్తాల కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులతో కలిసి తొట్టెల ఊరేగింపులో పాల్గొని బోనాల ఉత్సవాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో రాఘవ్, రాహుల్, ఎల్.ఎన్.ఆర్ , వరుణ్ తేజ్ తదితర నిర్వాహకులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో ఎస్ఐఆర్‌పై అవగాహన కార్యక్రమం

రాజేంద్రనగర్, జులై 26 ( వార్త వేదిక సూర్య ) :



మణికొండ డివిజన్ పరిధిలోని హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మాజీ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణారెడ్డి, మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుద్ధోలు శ్రీరామ్ పాల్గొని. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎస్ఐఆర్‌కు సంబంధించిన దరఖాస్తు ఫారాన్ని స్వీకరించి, అవసరమైన పూర్తి వివరాలను సక్రమంగా నమోదు చేసి సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావాలంటే ప్రజలందరూ బాధ్యతగా ఈ ప్రక్రియలోభాగస్వాములు కావాలని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీ నివాసితులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బోనాల వేడుకలు

### మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్ జులై 26(వార్త వేదిక సూర్య)



తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బోనాల వేడుకలని మోశీడా మార్కెట్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. ఆదివారం ఆషాఢ మాస బోనాల జాతర సందర్భంగా సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్ పరిధిలోని పరికి బస్తీలో శ్రీ ముత్యాలమ్మ ఘటాన్ని సాంప్రదాయబద్ధంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రెజిమెంటల్ బజార్ ప్రముఖ నాయకులు శంకర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన శ్రీ గండి మైసమ్మ ఘటం అలంకరణ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఒడి బియ్యం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ మాట్లాడుతూ...భక్తులు అమ్మవారి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. బోనాల జాతర తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.

## ప్రధాని 136వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని నివాసంలో వీక్షించిన బీజేపీ సీనియర్ నాయకుడు ఆడికే మహేందర్

రాజేంద్రనగర్ జులై 26 ( వార్త వేదిక సూర్య ) :
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించిన 136వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని ఆదివారం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు ఆడికే మహేందర్ తన నివాసంలో వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని దేశ ప్రజలను ఉద్దేశించి వివిధ జాతీయ అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా భాగస్వామ్యం, పర్యావరణ పరిరక్షణ, యువత పాత్ర, స్వచ్ఛత, ఆత్మనిర్భర్ భారత్ వంటి అంశాలపై చేసిన ప్రసంగాన్ని ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా ఆడికే మహేందర్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న కార్యక్రమాలు దేశాభివృద్ధికి దోహదపడుతున్నాయని, ప్రజలతో నేరుగా సంభాషించే 'మన్ కీ బాత్' కార్యక్రమం దేశవ్యాప్తంగా విశేష ఆదరణ పొందుతోందని తెలిపారు. ప్రధాని సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మణికొండ బీజేపీ కార్యాలయంలో ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' 136వ ఎపిసోడ్ వీక్షణ

రాజేంద్రనగర్, జులై 26 ( వార్త వేదిక సూర్య ) :
మణికొండలోని భారతీయ జనతా పార్టీ కార్యాల యంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన 136వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి పలు కీలక అంశాలపై మాట్లాడారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ రక్షణ కోసం ప్రతికూల పరిస్థితుల్లో సేవలందిస్తున్న సైనికుల ధైర్య సాహసాలను కొనియాడారు.భారత నౌకాదళంలో స్వదేశీ సాంకేతికతతో నిర్మించిన ఐఎన్ఎస్ విక్రాంత్ చేరికను ప్రస్తావిస్తూ, డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలు, ఇంజినీర్ల కృషిని అభినందించారు. యువతలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. వర్షపు నీటిని సంరక్షించి భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. క్రీడల్లో పి.వి. సింధు విజయం, లార్డ్స్‌లో భారత మహిళల క్రికెట్ జట్టు విజయాన్ని అభినందిస్తూ, 1983 ప్రపంచకప్ విజయాన్ని గుర్తు చేశారు. అంతరిక్షం, విజ్ఞానశాస్త్రం, గణితశాస్త్ర ఒలింపియాడ్‌లలో భారత విద్యార్థులు సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ యువతను ప్రోత్సహించారు. జమ్మూ-కాశ్మీర్‌లో గడ్డితో తయారుచేసే సంప్రదాయ చాపల ప్రత్యేకతను వివరించి 'వోకల్ ఫర్ లోకల్' కు మద్దతు ఇవ్వాలని కోరారు. గణేశ్ ఉత్సవాల్లో మట్టితో తయారైన గణేష్ విగ్రహాలనే ఉపయోగించాలని, 'ఏక్ పేడ్ మా కే



నామ్' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని స్మరించుకుంటూ ఆయన సేవలను కొనియాడారు. అలాగే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొని ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బి. రవికాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు చిలుకూరి బీరప్ప, వైస్ ప్రెసిడెంట్ డి. రాజేష్ తదితరులు వీక్షించారు.

# సికింద్రాబాద్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సెల్ కీలక సమావేశం

సికింద్రాబాద్, జులై 26 (వార్త వేదిక సూర్య):
బౌద్ధనగర్ లోని సికింద్రాబాద్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సెల్ కార్యాలయంలో అధ్యక్షుడు మంద జగన్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అభివృద్ధి, సభ్యత్వ విస్తరణ, ప్రజాసేవా కార్యక్రమాల నిర్వహణతో పాటు రానున్న రోజుల్లో చేపట్టనున్న కార్యాచరణపై సభ్యులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం సంస్థ మరింత చురుకుగా పనిచేయాలని, ప్రతి సభ్యుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి సంస్థ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు చేరువయ్యే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రెటరీ గా గుండేటి సచిన్, వైస్ ప్రెసిడెంట్ గా మహమూద్ మస్తాన్ బాబా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుండెల్లి మధుకర్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో బకర్, మహమూద్ ఖాజా



పాషా, గింకల మల్లేష్, శీలం సాయి యాదవ్, యు. సచిన్, అమర్ బంసోడే, చింతకింది మల్లేష్, వి. మురళి, జి. రాజు, కె. సంపత్ కుమార్, కె. నరసింహ, వి. సాయినేత, శ్యామల శివకుమార్, పులి శివకుమార్, ఎ. కరుణాకర్, చింతకుంది సాయికిరణ్, గోపాలదాసు రమేష్, తోటం సతీష్, తిరుమల రవి, దిండిగల శ్రీకాంత్, కర్నాటి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ వెళ్లి ఓటరు సర్వే..



### ఎన్యూమరేషన్ ఫారమ్‌లపై అవగాహన కల్పించిన కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్ గౌడ్

బాలానగర్, జులై 26 (వార్త వేదిక సూర్య):
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసాపేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్, దిల్ కుష్ నగర్, బాలానగర్ కమాన్ ప్రాంతాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విస్తృతంగా నిర్వహించారు. బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి సర్వే నిర్వహించడంతో పాటు ఎన్యూమరేషన్ ఫారమ్‌లపై అవగాహన కల్పించారు. ఆదివారం ఎక్కువ మంది ఓటర్లు ఇళ్లలోనే అందుబాటులో ఉండటంతో ఈ అవకాశాన్ని వినియోగించుకుని వారి వద్దకు వెళ్లిన నాయకులు, ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఓటర్ల వివరాలను సేకరిస్తూ అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. సర్వేలో భాగంగా ప్రతి ఓటరిని కలిసి ఎన్యూమరేషన్ ఫారమ్ అందిందా?, నింపిన ఫారమ్‌ను సంబంధిత బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ)కు సమర్పించారా? అనే అంశాలపై ఆరా తీశారు.

ఫారమ్‌లు అందని వారికి వాటి ప్రాముఖ్యతను వివరించి, వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి ఫారమ్‌లు పొందాలని సూచించారు. ఇంకా ఫారమ్‌లు నింపని వారు ఆలస్యం చేయకుండా పూర్తి చేసి తమ పరిధిలోని బీఎల్ఓకు సమర్పించాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు సక్రమంగా నమోదై ఉండటం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఓటు హక్కు వినియోగానికి ఇది అత్యంత కీలకమని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజలు ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయకుండా చురుకుగా పాల్గొని ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సందేహాలుంటే స్థానిక బీఎల్ఓలను లేదా కాంగ్రెస్ నాయకులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ప్రతినిధులు పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ప్రగతి నగర్‌లో ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలి

### ఈఈ రాజేశ్వరి కి వినతి పత్రాన్ని అందించిన స్టేట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్

కూకట్‌పల్లి, జులై 26 (వార్త వేదిక సూర్య)
కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కైతాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న ప్రగతి నగర్ కాలనీలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలని స్టేట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన సీఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) రాజేశ్వరిని కలిసి ప్రగతి నగర్ కాలనీలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనాలు అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయని, దీనివల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వివరించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు రహదారులు దాటే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని అత్యవసరంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని సమర్పించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేశ్వరి సమస్యపై సానుకూలంగా స్పందించారు. సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి, అవసరమైన సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేసి త్వరలోనే ప్రగతి నగర్ కాలనీలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి



తీసుకెళ్లడం తమ బాధ్యత అని అన్నారు. ప్రగతి నగర్‌లో రహదారులపై అధిక వేగంతో వాహనాలు సంచరించడం వల్ల ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక కాలనీ వాసులు కూడా ఈ సమస్యను పరిష్కరించేందుకు ముందుకొచ్చిన జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అధికారులు ఇచ్చిన హామీని త్వరగా అమలు చేసి ప్రగతి నగర్‌లో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అధికారులు స్పందించడం హర్షణీయమని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.



## నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్

కూకట్ పల్లి, జులై 26 (వార్త వేదిక సూర్య) :
కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ దీన్ దయాల్ నగర్ లోని శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ఆదివారం మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు తుకారాం, సుధాకర్ రెడ్డి, అరుణ్, జైరాజ్, కృష్ణ , అశోక్ బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కేంద్ర బిజెపి ప్రభుత్వం లక్ష్యం

### రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధికార ప్రతినిధి ఏ గోపాల్ రావు

కూకట్ పల్లి, జులై 26 (వార్త వేదిక సూర్య) :



విద్యార్థుల మంచి భవిష్యత్తు కేంద్ర బిజెపి ప్రభుత్వం లక్ష్యమని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధికార ప్రతినిధి ఏ గోపాల్ రావు పేర్కొన్నారు. ఏ గోపాల్ రావు నివాసంలో జరిగిన పత్రికా సమావేశంలో గోపాల్ రావు మాట్లాడుతూ విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత పదవులు పొందారని గోపాలరావు పేర్కొన్నారు ఎవరు ఎన్ని కుట్రలు చేసినా నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని ఏమి చేయలేరని, కేంద్రంలో మళ్లీ వచ్చేది బిజెపి ప్రభుత్వం అని అలాగే తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ పత్రిక సమావేశంలో వివేకానంద నగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి కే వేణు, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి రేణుక తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ ఇంటర్నేషనల్ లో 320 బి డిస్ట్రిక్ట్ సేవలు అభినందనీయం

### బాధ్యతలు చేపట్టిన 320 బి జిల్లా నూతన కమిటీఅధ్యక్షులు శైలజా నాయర్
### ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా అవంతి రెడ్డి
### సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా చల్లా శ్రీనివాస్ రెడ్డి

కూకట్ పల్లి, జులై 26 (వార్త వేదిక సూర్య) :





లయన్స్ ఇంటర్నేషనల్ లో 320 బి డిస్ట్రిక్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అన్ని క్లబ్ లకు ఆదర్శంగా ఉంటాయని పి ఐ డి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు అన్నారు. 320 బి డిస్ట్రిక్ట్ 11వ క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమం కొంపల్లి లోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా 320 బి నూతన గవర్నర్ శైలజ నాయర్, ఫస్ట్ వాయిస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా అవంతి రెడ్డి, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి లతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పి ఐ డి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు మాట్లాడుతూ జిల్లా గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన శైలజ నాయర్ పట్టుదలతో పని చేసే వ్యక్తిత్వం గల వారిని అన్నారు. ఆమె మార్గదర్శకంలో జిల్లాలోని క్లబ్బులు మరింత చురుకుగా సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నేత్రదానం ఆవిష్కతను గుర్తు చేస్తూ ప్రత్యేక పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్స్టలేషన్ చైర్మన్ హలోక్ కుమార్ జ, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్లు సెల్వ సాయిరాంరాజు, రాజేంద్రప్రసాద్, ఎస్ ఎన్ రెడ్డి, దీపక్ భట్టాచార్య, విద్యాసాగర్ రావు, విజయ్ కుమార్ శెట్టి, మోహన్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ హేమల్ కన్విద్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 68
సోమవారం
27, జులై 2026



## 116 ఎకరాల భూమి ప్రజలకే

**కొల్లాపూర్ జులై 26 ( వార్తా వేదిక సూర్య ) :** కొప్పునూరు గ్రామంలోని 116 ఎకరాల పెద్ద నట్టు భూమిని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పృథ్వీరాజ్ పరిశీలించారు. రెవెన్యూ రికార్డుల్లో అక్రమంగా పేర్లు మార్చిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొప్పునూరు గ్రామ ప్రజల పేర్లపై ఉన్న ఈ భూమి వారికే చెందాలని ఆయన పేర్కొన్నారు.

## మితిమీరిన లోడు.. పట్టించుకోని అధికారులు

**వనపర్తి జులై 26( వార్తా వేదిక సూర్య ) :**



వనపర్తి జిల్లాలో పరిమితికి మించిన లోడుతో వాహనాలు తిరుగుతున్నా రవాణా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ట్రాక్టర్లు, లారీల్లో నిబంధనలకు విరుద్ధంగా సరుకు తరలించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధిక లోడును అరికట్టేందుకు తనిఖీలు పెంచి కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు, జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## బీసీ హాస్టళ్లపై విచారణకు డిమాండ్

**వనపర్తి జులై 26 ( వార్తా వేదిక సూర్య ) :**




వనపర్తి జిల్లా బీసీ హాస్టళ్లలో విద్యార్థుల మరణాలు, ఫుడ్ పాయిజన్ ఘటనలు, భద్రతా లోపాలపై సమగ్ర విచారణ చేపట్టాలని పీడీఎస్ఈరీ రాష్ట్ర అధ్యక్షుడు కె. పవన్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా డీబీసీడీవోను సస్పెండ్ చేసి, ప్రత్యేక బృందాలతో హాస్టళ్ల నిర్వహణ, నిధుల వినియోగం, విద్యార్థుల సంక్షేమంపై తనిఖీలు చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు

## రిటైర్డ్ జవాన్లకు బీజేపీ సన్మానం

**వనపర్తి జులై 26( వార్తా వేదిక సూర్య ) :**



కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా వనపర్తి కేంద్రంలో బీజేపీ దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తున్న జవాన్లకు పాదాభివందనాలు తెలిపారు. నాయకులు రిటైర్డ్ జవాన్లను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. కార్యక్రమంలో పెద్దిరాజు, రామ్మోహన్, అరవింద్, శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఎక్స్ ఆర్మీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్నివీర్ ర్యాలీ

**వనపర్తి జులై 26( వార్తా వేదిక సూర్య ) :**



వనపర్తి జిల్లా కేంద్రంలో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఎక్స్ ఆర్మీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్నివీర్ 1600 మీటర్ల ర్యాలీ నిర్వహించారు. కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీరుల సేవలను స్మరించుకుంటూ, యువతలో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించడమే లక్ష్యమని ఎక్స్ ఆర్మీ గబ్బర్ సింగ్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# సమరశీల పోరాటాల ఫలితమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా



### కరువు అంచనాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేయాలి

### సిపిఎం నేత జూలకంటి

**నల్లగొండ బ్యూరో, జులై 26 (వార్తా వేదిక సూర్య )** ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యత వహించాలని విద్యార్థి యువజన సంఘాలు సమరశీల పోరాటాలు చేయడంతో రాజీనామా చేశారని, ఇది ప్రజాస్వామ్య శక్తుల విజయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం జిల్లా కార్యాలయంలో మండల కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వం నియంతగా వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా విక్రయించిందని పేర్కొన్నారు. విద్యుత్ సంస్కరణలు, నాలుగు లేబర్ కోడ్స్, వ్యవసాయ నల్ల చట్టాలను దొంగ చాటున తీసుకొచ్చిందని చెప్పారు. వ్యవసాయ నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ రైతాంగం చేసిన పోరాటాల ఫలితంగా విరమించుకుంటున్నామనీ నరేంద్ర మోడీ ప్రకటన చేశారని గుర్తు చేశారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నీట్ లో గాని ఇతర ప్రవేశ పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయని చెప్పారు. గతంలో పేపర్లు లీకేజీ చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లనే నేటి నీటి పరీక్ష పేపర్ లీక్ కావడంతో 22 మంది విద్యార్థులు ప్రాణాలను తీసుకున్నారని గుర్తు చేశారు. 22 ప్రాణాలు కేంద్ర ప్రభుత్వం చేసిన హత్యలుగా గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకోవడానికి ఎక్స్ గ్రేషియాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ధర్మేంద్ర ప్రధాని రాజీనామా చేయాలని చేసిన ఆందోళనలో విద్యార్థుల పైన లాఠీ చార్జీలు చేసి అనేక మందిపై కేసులు నమోదు చేసిందని, ఉద్యమంలో తీవ్రవాదులు ఉన్నారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. ఆందోళనకారులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలినినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్రమైన వర్షాభావంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఇలాగానే పరిస్థితి ఉంటే ప్రాజెక్టుల్లో నీళ్ళు ఎండిపోయి రాబోయే కాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కృష్ణ గోదావరి నదుల్లో ఉన్న నీటిని అంచనా వేసి మనకు రావాల్సిన వాటాను తీసుకొచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

వ్యవసాయ రంగ పరిస్థితులను చర్చించడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ..జిల్లాలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో మేము చేసిన సర్వేలలో అనేక సమస్యలు మా దృష్టికి వచ్చాయని వాటి పరిష్కారానికి తగిన పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కరువు పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి తాగునీటి అవసరాల కోసం ఎఎంఆర్ పి, నాగార్జునసాగర్ కాలువలకు నీటి విడుదల కోసం ఒత్తిడి తేవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నల్లగొండ జిల్లాలో సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. రాబోయే కాలంలో ప్రజా సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై సమరశీల పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేశం, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, చిన్నపాక లక్ష్మీనారాయణ, వి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల కోసం హక్కుల కోసం స్టాఫ్ &వర్కర్స్ ఫెడరేషన్‌ను గెలిపించండి



### వి ఎస్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**నల్లగొండ బ్యూరో, జులై 26 (వార్తా వేదిక సూర్య )** ఆర్టీసీ రక్షణ– కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటాలను కొనసాగిస్తున్న కార్మిక వారధి– పోరాటాల సారధి స్టాఫ్ ఒ వర్కర్స్ ఫెడరేషన్ ను ఆదరించి రాబోయే ఆర్టీసీ ఎన్నికల్లో గెలిపించాలని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం నల్గొండ డిపోలో ఆర్టిసి కార్మికుల సంపూర్ణ ఉద్యోగ భద్రత, ప్రభుత్వం, యాజమాన్యంతో జరిగిన చర్చల సారాంశం, భవిష్యత్తు పరిష్కారాలు, మార్గాలు కార్మికుల్లో ముఖాముఖి కార్యక్రమాన్ని రీజియన్ కమిటీ చేపట్టింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి యస్ రావు మాట్లాడుతూ.. తమ సంఘం ఆవిర్భావం నుండి నేటి వరకు కార్మికుల హక్కుల రక్షణ కోసం ఆర్టీసీ పరిరక్షణ కోసం పనిచేస్తుందని అనేక ఐక్య పోరాటాలు చేశామని కార్మికుల పట్ల చిత్తశుద్ధితో ముందుకు పోతున్న సంఘానికి కార్మిక వర్గం అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో జరిగిన సమ్మె చర్చలో భాగంగా యాజమాన్యం ప్రభుత్వం ముందు అనేక డిమాండ్లను పెట్టామని ఉద్యోగ భద్రత,ఆర్టీసీ కార్మికుల విలీనం పై అధ్యయనం చేసి ఉద్యోగ భద్రతకు ఆటంకంగా ఉన్న రెగ్యులేషన్స్ మార్చాలని డిమాండ్ చేస్తున్న ఏకైక సంఘం ఎస్ డబ్ల్యూ ఎఫ్ దేనిని అన్నారు. రెండు నెలలు కావస్తున్న ఈడీల కమిటీలతో అంశాలు అమలు చేయడం కోసం మళ్లీ పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు. కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టి ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, జూనియర్ అసిస్టెంట్ పాసైన కార్మికులకు వెంటనే పోస్టింగులు ఇచ్చి రెగ్యులర్ ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 2019 నుండి ఆర్టీసీల్లో యూనియన్ కార్యకలాపాలు అనుమతి లేకున్నా కూడా కార్మికులకు వెన్నంటే ఉంటూ వారి కష్టాల్లో నష్టాల్లో పాలుపంచుకుంటూ అండగా ఉన్న సంఘం ఎస్ డబ్ల్యూ ఫ్ దేనని అన్నారు. విలీన ప్రక్రియలో ఎస్డబ్ల్యుఎఫ్ ఉండాలంటే రాబోయే ఎన్నికల్లో కార్మిక వర్గా ఐక్యత కోసం కార్మికుల హక్కుల కోసం పనిచేసే సంఘాన్ని ఎఫ్ డబ్ల్యూ ఫ్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కే ఎస్ రెడ్డి, రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, కోశాధికారి బైరు శ్రీ కాంట్లం సిఐటియు జిల్లా కార్యదర్శి సలీం జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య,పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు యం. సి మౌళి, నరసింహయ్య, గద్దర్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు పనులు

**వనపర్తి జులై 26( వార్తా వేదిక సూర్య ) :** ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలోని బీసీ కాలనీలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నట్లు ప్రాజెక్టు ఏపీఎం పారిజాత తెలిపారు. ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ను విక్రయించడం వల్ల మహిళా సమైక్య సభ్యులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఇటీవల జిల్లా ఉన్నతాధికారులు పనులను పరిశీలించారని, త్వరలోనే నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు.








## ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జూలై 26(వార్త వేదిక సూర్య)** సీతాఫలమండి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ వద్ద ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కొరకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవెల్ ఏజెంట్లతో (బీఎల్ఏ)తో మాట్లాడి కార్యక్రమం పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.సవరణ కార్యక్రమం ఆగస్టు 3వ తేదీ వరకు పండించిన నేపథ్యంలో బి అర్ ఎస్ పార్టీ తరుపున ఎమ్యునరేషన్ ఫారాలను నింపడానికి సహాయం చేస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా డా. సామల హేమ మాట్లాడుతూ,ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. ఓటరు జాబితా సవరణ కోసం అందించిన ఫారాలను ఇంకా సమర్పించని వారు వెంటనే పూర్తి చేసి సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్‌కు అందజేయాలి. గడువులోగా వివరాలు ఇవ్వకపోతే ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో బాధ్యతగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలి అని పిలుపునిచ్చారు.ప్రజలు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఎన్నికల సంఘం సూచనలను పాటించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుగట్టు అగ్నిప్రమాదంలో ఆస్తి నష్టం జరిగిన బాధితులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్

**నల్లగొండ బ్యూరో, జులై 26 (వార్తా వేదిక సూర్య )**



నల్గొండ జిల్లా చెరువుగట్టు పుణ్యక్షేత్రం వద్ద ఆదివారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్నిప్రమాదంలో ఆస్తి నష్టం జరిగిన బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ కోరారు. ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన షాపులను, బాధిత కుటుంబాలను మల్లం మహేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెరువుగట్టు పుణ్యక్షేత్రం వద్ద నిత్యం వివిధ రకాల వస్తువులు విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్న సుమారు 20 కుటుంబాలు ఈ ప్రమాదంతో తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు.

అగ్నిప్రమాదంలో షాపుల్లో ఉన్న వ్యాపార సరుకులు, నగదు, ఇంటి వినియోగ వస్తువులు, విద్యార్థుల విద్యా సర్టిఫికెట్లు, ఇతర విలువైన పత్రాలు పూర్తిగా కాలిపోయాయని, దీంతో బాధిత కుటుంబాలు ఒక్కసారిగా జీవనాధారాన్ని కోల్పోయి రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో కోట్ల రూపాయల మేర ఆస్తి నష్టం సంభవించిందన్నారు.

బాధిత కుటుంబాలకు తక్షణమే ఆర్థిక సహాయం అందించి, ప్రతి కుటుంబానికి తగిన నష్టపరిహారం ప్రకటించాలని, ఉపాధి పునరుద్ధరణ కోసం ప్రత్యేక సహాయక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చెరువుగట్టు పుణ్యక్షేత్రం పరిసరాల్లో విద్యుత్ వ్యవస్థను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఆయన వెంట డివైఎఫ్ఐ నార్కట్‌పల్లి మండల నాయకులు దండు వంశీ, పాలకూరి నరేష్, శివ, నాగయ్య తదితరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంగడిపేట గేట్ వద్ద కటికనేని లక్ష్మణరావు 82వ జయంతి వేడుకలు

### ముఖ్య అతిథిగా పాల్గొని కటికనేని లక్ష్మణరావు గారి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ జూలై 26 (వార్త వేదిక సూర్య):**



అంగడిపేట గేట్ వద్ద గణపురం గ్రామానికి చెందిన మహనీయుడు కటికనేని లక్ష్మణరావు గారి 82వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి రమావత్ రవీంద్ర కుమార్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కటికనేని లక్ష్మణరావు గారి సేవలను స్మరించుకున్నారు. సమాజ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఆయన చేసిన విశేష కృషిని ఆయన కొనియాడరు. వారి ఆశయాలను భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కటికనేని లక్ష్మణరావు విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు



# నాగర్‌కర్నూల్



## కృష్ణా నది లో సోమశిల - సంగమేశ్వరం బోటింగ్ సేవలు పూర్తి గా నిలిపివేత

**కొల్లాపూర్ జులై 26( వార్తా వేదిక సూర్య ) :**
కృష్ణా నది లో వరద జలాలు పెరుగుతున్న నేపథ్యం లో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ , జిల్లా పోలీస్ ఎస్ పి సంగ్రమ్ సింగ్ పాటిల్ ఆదేశాల మేరకు పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొల్లాపూర్ మండలం లోని సోమశిల గ్రామం దగ్గరి కృష్ణానది నీటిలో సోమశిల - సంగమేశ్వరం బోటింగ్ సేవలను పూర్తిగా నిలిపివేస్తునట్టు నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి తడకల నరసింహ తెలియజేసారు.

ఈ విషయాన్నీ దృష్టి లో ఉంచుకుని పర్యాటకులు ఎవరు సంగమేశ్వరం దర్శనానికి సోమశిల కు రావొద్దు అని, వచ్చి అనవసరం గా ఇబ్బందులు పడవద్దని పర్యాటకులకు నరసింహ విజ్ఞప్తి చేశారు.

## సిద్దాయిపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్...

### 45 వాహనాలు స్వాధీనం -- 7 మంది అనుమానితుల గుర్తింపు...

### సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు...

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 26 (వార్త వేదిక సూర్య ):**





జిల్లా ఎస్పీ డి. జానకి, ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా భూత్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్దాయిపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ఆదివారం ఉదయం విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో సుమారు 100 మంది పోలీసు సిబ్బంది పాల్గొని కాలనీలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 1 కారు, 3 ఆటోలు, 41 ద్విచక్ర వాహనాలు సహా మొత్తం 45 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఆయా వాహనాల పత్రాలను పరిశీలించి నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

అలాగే వేలిముద్రల విశ్లేషణ పరికరం ద్వారా సుమారు 100 మంది వ్యక్తులను తనిఖీ చేయగా, 7 మంది అనుమానితులను గుర్తించారు. వారి నేపథ్యంపై పోలీసులు మరింత లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు.

సోదాల అనంతరం కాలనీవాసులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపరిచితుల ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగం, అలాగే ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం పేర్కొన్నారు. గ్రామాలు, కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాంఘిక కార్యకలాపాలు కనిపిస్తే స్థానిక పోలీసులకు లేదా 100/112 అత్యవసర నంబర్లకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ రమణారెడ్డి, 1-టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, భూత్పూర్ ఎస్ఐ రామకృష్ణ, సబ్ ఇన్‌స్పెక్టర్ నాగన్నతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### సిఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ కె.గోవర్ధన్





**నాగర్ కర్నూల్ జులై 26 ( వార్త వేదిక సూర్య ) :**
నాగర్‌కర్నూల్ జిల్లాలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల మహమ్మారి బారిన పడి యువత తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సబ్-ఇన్‌స్పెక్టర్ సిఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ కే. గోవర్ధన్ సూచించారు. సమాజంలో పెరుగుతున్న మత్తు పదార్థాల వినియోగంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, యువతను సరైన మార్గంలో నడిపించే దిశగా ఆయన పలు కీలక సూచనలు చేశారు. మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలు మత్తు పదార్థాల వల్ల కలిగే తీవ్రమైన నష్టాలను ఎస్ఐ గోవర్ధన్ ఈ సందర్భంగా వివరించారు.డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల అలవాటు యువత శారీరక, మానసిక ఆరోగ్యాలను తీవ్రంగా దెబ్బతీస్తుంది సీఐ అశోక్ రెడ్డి.వీటి వినియోగం కేవలం వ్యక్తిగత జీవితాలనే కాకుండా, వారి కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా కుంగదీస్తుందని, అలాగే మొత్తం సమాజంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని ఆయన విశ్లేషించారు.యువత క్షణికావేశంలో ఇలాంటి చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను బలిచేసుకోవద్దని హితవు పలికారు. యువత తమ విలువైన సమయాన్ని, శక్తిని సృజనాత్మక మరియు ఉత్పాదక కార్యక్రమాలకు వెచ్చించాలి. మత్తు పదార్థాలకు బానిసలైతే జీవితం అంధకారమవుతుంది."

పోలీసులకు సమాచారం ఇవ్వండి - డయల్ 100:

సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు పోలీసులకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన నొక్కిచెప్పారు. పల్లెలు, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో స్థానికుల పాత్ర కీలకమన్నారు. గ్రామాల్లో ఎవరైనా డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను విక్రయిస్తున్నట్లు గమనించినా, లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలి. ఎవరైనా యువకులు చెడు వ్యసనాలకు పాల్పడుతూ, సమాజ అభ్యున్నతికి ఆటంకం కలిగిస్తున్నా సమాచారం ఇవ్వాలి. ఇలాంటి విషయాలు తెలిసిన వెంటనే ప్రజలు ఏమాత్రం భయపడకుండా వెంటనే '100' నంబర్‌కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, పోలీసు శాఖకు సహకరించాలని నాగర్‌కర్నూల్ ఎస్ఐ గోవర్ధన్ విజ్ఞప్తి చేశారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఎస్ఐఅర్ పై బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండాలి



### టీపీసీసీ కో-ఆర్డినేటర్

**నాగర్ కర్నూల్ రూరల్ జులై 26 ( వార్త వేదిక సూర్య ) :**
నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తెల్కపల్లి మండలం మరియు నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో టీపీసీసీ కో-ఆర్డినేటర్ రాచర్ల వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించారు.

ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు వచ్చే నెల 3వ తేదీ వరకు అప్రమత్తంగా ఉండాలని.బిఎల్ఎ ,ఈఅర్ఓ లకు టీపీసీసీ కో-ఆర్డినేటర్ ఎస్ఐర్ ప్రోగ్రామ్ నియోజక వర్గ ఇంచార్జీల పనితీరును సమీక్షించి,వారి కార్యాచరణపై అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో బిఎల్ఎలు సమర్థవంతంగా పనిచేస్తున్న తీరును రాచర్ల వెంకటేశ్వర్లు ప్రశంసించారు. అలాగే, ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లను మిగిలిన రోజుల్లో తప్పనిసరిగా వారి ఇళ్లకు వెళ్లి వ్యక్తిగతంగా కలిసి ఫారాలను పూర్తి చేయించి సమర్పించేలా చర్యలు తీసుకోవాలని బిఎల్ఎలకు సూచించారు.

తెలకపల్లి మండల పరిధిలో తహసీల్దార్ ఆధ్వర్యంలో బిఎల్ఓ చేస్తున్న పని తీరును స్వయంగా సెంటర్ దగ్గరికి వెళ్లి సర్ ప్రక్రియ ఎంత వరకు పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసి ప్రతి అర్హుడైన ఓటరిని జాబితాలో చేర్చేందుకు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంఖాల దాసు గారు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మల్లేష్ గారు, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ,సహకార సంఘం బ్యాంక్ వైస్ చైర్మన్ యాదయ్య సర్పంచ్ చంద్రశేఖర్ ఉప సర్పంచ్ శ్రీను, అబ్దుల్ హమీద్ ఖాన్ వివిధ బూత్‌ల సూపర్వైజర్లు,బిఎల్ఎ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో రిజర్వేషన్స్ డే



**నాగర్ కర్నూల్ జులై 26 ( వార్త వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రిజర్వేషన్స్ డే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్, పార్లమెంట్ ఇంచార్జ్ సి.కళ్యాణ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ మాట్లాడుతూ ఛత్రపతి సాహు మహారాజ్ భారతదేశంలోని గొప్ప సామాజిక సంస్కర్తలు, విద్యా ప్రోత్సాహకులు, వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షకులలో ఒకరనీ పేర్కొన్నారు. ఆయనను రాజర్షి సాహు మహారాజ్ అని కూడా గౌరవంగా పిలుస్తారనీ తెలిపారు. ఛత్రపతి సాహు మహారాజ్ గారు కోల్హాపూర్ సంస్థానానికి పాలకుడిగా బాధ్యతలు చేపట్టి ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేశారని కొనియాడారు. 1902వ సంవత్సరము జూలై 26న భారత దేశంలోనే మొట్ట మొదటి సారిగా, కొల్హాపూర్ సంస్థానంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనుకబడిన వర్గాలకు 50% రిజర్వేషన్లు అమలు చేసిన దీశాలి అనీ కొనియాడారు. కొల్హాపూర్ సంస్థానంలో పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాల విద్య కోసం అనేక పాఠశాలలు, వసతి గృహాలు స్థాపించారనీ మాట్లాడారు. విద్యను సామాజిక మార్పుకు ప్రధాన సాధనంగా భావించారని, అంటరానితనాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని వివరించారు. దేవాలయాలు, బావులు వంటి ప్రజా వనరులను అన్ని వర్గాల వారికి అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టారు. రైతులకు పన్ను రాయితీలు, సాగునీటి సౌకర్యాలు, వ్యవసాయాభివృద్ధికి అనేక చర్యలు చేపట్టారు. మహిళా విద్యను ప్రోత్సహించారు. బాల్యవివాహాలను వ్యతిరేకించి, వితంతు పునర్వివాహానికి మద్దతు ఇచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వారి సామాజిక ఉద్యమాలకు సాహు మహారాజ్ నైతిక, ఆర్థిక మద్దతు అందించారు. దళితుల విద్య, సమాన హక్కుల కోసం ఇద్దరూ కృషి చేశారు. ఛత్రపతి సాహు మహారాజ్‌ను భారతదేశంలో సామాజిక న్యాయం, రిజర్వేషన్లు, సమానత్వం, విద్యా సంస్కరణల మార్గదర్శిగా గుర్తిస్తారు. ఆయన ఆలోచనలు నేటికీ సామాజిక న్యాయం మరియు సమాన అవకాశాలపై జరిగే చర్చల్లో ప్రేరణగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు ఎర్రోళ్ళ పరుశరామ్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, కార్యదర్శి మధు, మండలాల అధ్యక్షులు శంకర్, ఆంజనేయులు, నాయకులు బాలరాజు, మధు, బీవీఫ్ అసెంబ్లీ కన్వీనర్ రమేష్, బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల పరిరక్షణకు చురుకైన పాత్ర పోషించాలి

**నాగర్ కర్నూల్ జులై 26 ( వార్త వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జిల్లా జనరల్ సెక్రటరీగా నియమితులైన చారగొండ సత్యంను పలువురు నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గంధం స్వామి, ఇంటెలెక్చువల్ ఫోరం రాష్ట్ర నాయకులు కిన్నెర పాండు, అనిల్ కుమార్, వేదవ్యాస్, వెంకటేష్, బాలచందర్, సత్యంను సన్మానించారు. ఈ సందర్భంగా చారగొండ సత్యం మాట్లాడుతూ సమాజంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం సామాజిక బాధ్యతగా పరిచయాలను ఉపయోగించి జిల్లాలోని వివిధ సామాజిక సమస్యలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన మరియు

యువత డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని నిరంతరం అవగాహన కల్పిస్తున్నారని అన్నారు.



## నేడు జర్నలిస్టుల సమస్యలపై 'ఛలో పార్లమెంట్' ధర్నా...

### జంతర్ మంతర్ వద్ద టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన --

### ఢిల్లీకి బయలుదేరిన పాలమూరు జర్నలిస్టులు...

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 26 (వార్త వేదిక సూర్య ):**
కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యలపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో నేడు (జూలై 27) ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద "ఛలో పార్లమెంట్" పేరుతో ఒకరోజు ధర్నా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి జర్నలిస్టులు ఢిల్లీకి చేరుకున్నారు.

పాలమూరు నుంచి టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బండి విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్, ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కమిటీ సభ్యుడు ఎం.డి. మోయజ్ ఢిల్లీకి బయలుదేరారు.

ఈ సందర్భంగా డా. బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, హైదరాబాద్, మేడ్చల్--మల్కాజిగిరి, రంగారెడ్డి, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, సూర్యాపేట, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల నుంచి ఫెడరేషన్ ప్రతినిధులు ఈ ఆందోళనలో పాల్గొంటున్నట్లు తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

**ప్రధాన డిమాండ్లు**

జర్నలిస్టుల రైల్వే 50 శాతం రాయితీ పాస్‌లను పునరుద్ధరించాలి.

జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.

దేశవ్యాప్తంగా జర్నలిస్టుల కోసం జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలి.

జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలి.

ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలి.


జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించి, కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఈ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకుని పరిష్కరించాలని టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కోరారు.

## పాలమూరు--రంగారెడ్డి కాలువ భూ సేకరణపై రైతుల ఆందోళన...

### న్యాయమైన పరిహారం, పునరావాసం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి...

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 26 (వార్త వేదిక సూర్య):**



పాలమూరు-- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉదండాపూర్ రిజర్వాయర్ నుంచి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ వరకు నిర్మించనున్న కాలువ కోసం చేపడుతున్న భూ సేకరణపై బాధిత రైతులు తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు కారణంగా యన్మన్‌గండ్ల గ్రామంతో పాటు నవాబ్‌పేట మండలంలోని పలు గ్రామాల రైతులు సాగుభూములను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. తరతరాలుగా సాగు చేస్తున్న భూములు కోల్పోవడం వల్ల రైతు కుటుంబాల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూ సేకరణ ప్రక్రియలో రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన నష్టపరిహారం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని కోరారు.

రైతులు చేసిన ప్రధాన విజ్ఞప్తులు:

భూమి కోల్పోతున్న ప్రతి రైతుకు ఎకరానికి రూ.40 లక్షల నష్టపరిహారం చెల్లించాలి.

ప్రతి భూ నిర్వాసిత కుటుంబానికి ఒక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి.

జీవనోపాధి కోల్పోయే ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.

పునరావాసం, పునరుద్ధరణ (అర్ ఆర్ ) చట్టంలోని అన్ని హక్కులు, సౌకర్యాలను అమలు చేయాలి.

రైతుల పూర్తి సమ్మతి, న్యాయమైన పరిహారం, పునరావాస హామీలు లేకుండా భూ సేకరణ చేపట్టవద్దని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి, వారికి న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 68
సోమవారం
27, జూలై 2026





# అంబేద్కర్ నేషనల్ అవార్డుతో చందర్ నాయక్‌కు గౌరవం....

### సేవారత్న అవార్డు అందుకున్న నవాబుపేట సర్పంచ్ గీతారాణి..

**మహబూబ్ నగర్ బ్యూరో, జూలై 26 (వార్త వేదిక సూర్య ):**
హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో నవాబుపేట మండలానికి చెందిన ఇద్దరు సామాజిక సేవకులు ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకుని ప్రత్యేక గుర్తింపు పొందారు.

నవాబుపేట మండలం కొల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని సత్రోనిపల్లి తాండాకు చెందిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ కు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేషనల్ అవార్డు--2026 ప్రదానం చేశారు. అలాగే నవాబుపేట గ్రామ సర్పంచ్ గీతారాణి సుధాకర్ చారి కి జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు విశేష సేవలందిస్తున్నందుకు సేవారత్న అవార్డు ను అందజేశారు.

ఈ అవార్డులను బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం. గౌతమ్ చేతుల మీదుగా ప్రదానం చేశారు.

చందర్ నాయక్ 1997 సంవత్సరం నుంచి లంబాడి తాండాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, తాండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో పాటు బాల కార్మిక నిర్మూలన, పసిపిల్లల విక్రయాల నిరోధం, విద్యపై అవగాహన కల్పించడం, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాల ప్రచారంలో కీలక పాత్ర పోషించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న సేవలను గుర్తించి గత రెండేళ్లుగా నిర్వహించిన సర్వే ఆధారంగా 2026 సంవత్సరానికి అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

అవార్డు స్వీకరించిన అనంతరం చందర్ నాయక్ మాట్లాడుతూ, విద్య ద్వారానే బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో మార్పు సాధ్యమవుతుందని, అంబేద్కర్ సిద్ధాంతాలకు కట్టుబడి చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ గౌరవం తమపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు.

అలాగే సేవారత్న అవార్డు అందుకున్న సర్పంచ్ గీతారాణి మాట్లాడుతూ, ప్రజాసేవకు లభించిన ఈ గుర్తింపు తనను మరింత సేవాభావంతో పనిచేయడానికి ప్రేరేపిస్తుందని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### 18 ఏండ్ల తర్వాత కలయిక
### ఆనందోత్సాహంగా గేట్ టూ గ్యాదర్

**ఖమ్మం, జూలై 26 (వార్త వేదిక సూర్య )**





జిల్లా పరిషత్ నేరడ పాఠశాలలో 2008 సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఖమ్మం నగరంలోని కావేరి రిసార్ట్‌లో ఘనంగా జరిగింది.

దాదాపు 18 సంవత్సరాల అనంతరం కలుసుకున్న మాజీ విద్యార్థులు తమ పాఠశాల రోజుల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఉపాధ్యాయులకు విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పూర్వ విద్యార్థులు, గురువులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల రుణం తీర్చుకోలేనిదని అన్నారు.

పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. సమ్మేళనంలో భాగంగా గ్రూప్ ఫోటోలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కేక్ కటింగ్ నిర్వహించారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం, ప్రతి సంవత్సరం సమ్మేళనం నిర్వహించాలని ఈ సందర్భంగా తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 50 మంది పూర్వ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నీట్ అంశంపై కేంద్రం తక్షణ చర్యలు తీసుకుంది

### మీడియా సమావేశంలో ఎంపీ డీకే అరుణ...

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 26 (వార్త వేదిక సూర్య ):**
హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాలమూరు బీజేపీ ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, నీట్ ప్రశ్నాపత్రం లీక్ వెలుగులోకి రాగానే కేంద్ర ప్రభుత్వం పరీక్షను రద్దు చేసి, తక్కువ వ్యవధిలోనే తిరిగి నిర్వహించి జరిగిన పొరపాటును సరిదిద్దిందని తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రం లీక్ అయినప్పుడు ఎవరూ రాజీనామా చేయలేదని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంలో పదో తరగతి ప్రశ్నాపత్రం లీక్ జరిగినా ఎలాంటి బాధ్యత వహించలేదని ఆమె విమర్శించారు. అలాంటప్పుడు బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు.

రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా పార్లమెంట్‌లో చర్చలకు సిద్ధంగా ఉండకుండా, నల్ల దుస్తులు ధరించి రోడ్డుపై ధర్నాలు చేయడానికే పరిమితమవుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కూడా పేపర్ లీకేజీలు, అవినీతి ఘటనలు జరిగాయని పేర్కొన్నారు.

నీట్ అంశాన్ని కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకొని యువతను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని, దేశాన్ని అస్థిరపరిచే కుట్రల్లో కొందరు పాల్గొన్నారని ఆరోపించారు. ఉద్యమంలో విద్యార్థుల కంటే ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారే ఎక్కువగా ఉన్నారని అన్నారు.

రేవంత్ రెడ్డి, కేటీఆర్‌లకు పేపర్ లీకేజీలపై మాట్లాడే నైతిక హక్కు



లేదని డీకే అరుణ విమర్శించారు. పేపర్ లీకేజీలకు శాశ్వత పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం కఠిన చట్టాల రూపకల్పనకు సిద్ధంగా ఉందని, ఈ విషయంలో అందరి సూచనలు, సలహాలు స్వీకరిస్తామని తెలిపారు.

యువత దేశ సంప్రదాయాలను కాపాడుతూ మంచి మార్గంలో నడవాలని పిలుపునిచ్చిన ఆమె, ప్రధాని మోదీ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కొందరు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సరైన సమయంలో అందరికీ తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# టైగర్ జంగయ్య పరామర్శించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



### ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు...

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 26 (వార్త వేదిక సూర్య ):**
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో తొలి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తున్న సీనియర్ నాయకుడు టైగర్ జంగయ్య మాదిగ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ప్రస్తుతం జడ్చర్లలోని కృష్ణారెడ్డి ఆసుపత్రిలో డాక్టర్ శ్రీధర్ రెడ్డి పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదివారం జడ్చర్లకు చేరుకుని టైగర్ జంగయ్య మాదిగను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ శ్రీధర్ రెడ్డిని అడిగి తెలుసుకుని, ఇప్పటివరకు అందించిన చికిత్స వివరాలపై ఆరా తీశారు. జంగయ్య త్వరగా కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరడంతో పాటు, ఆయనకు ధైర్యం చెప్పి మనోధైర్యాన్ని నింపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బచ్చలకూర వినోద్ మాదిగ, కరాటే శ్రీను మాదిగ, లల్లీ మాదిగ, పడిగళ్ల సురేష్ మాదిగ, గాలి యాదయ్య మాదిగ, బాలు, భీమ్‌రాజ్, దశరథం, శ్రీరాములు, కాశీం, గట్టయ్య, గుట్ట విజయ్, విజయ్ కుమార్, శేఖర్, యాదయ్య, సురేష్ కుమార్, రాజు, కృష్ణయ్య, శంకర్ నాయక్, సంపత్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక బ్యారేజీల పరిశీలనకు బీఆర్ఎస్ నేతలు




### పాలమూరు నీటి హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాం...

### గూగుల్ బ్యారేజ్, గూడూరు బ్యారేజ్‌ను పరిశీలించిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు...

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 26 (వార్త వేదిక సూర్య ):**
కర్ణాటక రాష్ట్రంలో కృష్ణా నదిపై నిర్మించిన గూగుల్ బ్యారేజ్, భీమా నదిపై గూడూరు వద్ద నిర్మించిన బ్యారేజ్‌ను మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్, రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తదితరులు ఆదివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు జిల్లా అత్యంత నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. ఆంధ్ర పాలకుల విధానాల వల్ల పాలమూరుకు తీవ్ర అన్యాయం జరిగిందని, అదే తెలంగాణ ఉద్యమానికి ప్రధాన కారణాల్లో ఒకటని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చిందని, పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టులను చేపట్టి, పెండింగ్‌లో ఉన్న సాగునీటి పనులను పూర్తి చేసి సుమారు పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

ప్రస్తుతం తాగునీటి అవసరాలు, బ్యారేజీల పేరుతో ఎగువ రాష్ట్రాలు నీటిని నిల్వ చేసుకుంటుండటంతో దిగువ ప్రాంతాలకు నీటి ప్రవాహం తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. భీమా నదిపై హైడ్రాలిక్ గేట్లు ఏర్పాటు చేయడం వల్ల వర్షాకాలంలో కూడా నీటి ప్రవాహం ఆశించిన స్థాయిలో రావడం లేదన్నారు.

పాలమూరు జిల్లా ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు నీటి సమస్యపై ఏకమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలే అధికారంలో ఉన్నందున పరస్పర చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాలని సూచించారు.


కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతో చర్చించి తెలంగాణ వాటాకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఉందన్నారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని, తాము పాదయాత్ర ప్రకటించిన తర్వాతే ప్రభుత్వం స్పందించిందని వ్యాఖ్యానించారు.

ఎగువ ప్రాంతాల్లో ఎక్కడికక్కడ నీటిని అడ్డుకుంటే పాలమూరు జిల్లా మళ్లీ ఎడారిగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రిజర్వాయర్లలో పూర్తిస్థాయిలో నీటిని నింపేలా చర్యలు తీసుకోవాలని, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన రిజర్వాయర్లు తెలంగాణకు రక్షణగా నిలిచాయని అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వానికి నీటి నిర్వహణపై సరైన అవగాహన లేకపోవడం వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతోందని విమర్శించిన ఆయన, తెలంగాణ నీటి హక్కులు కాపాడేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సీఎం తెలంగాణ వాటా నీరు కోల్పోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## మహబూబ్‌నగర్



# బీఆర్ఎస్‌కు భారీ షాక్.. కాంగ్రెస్ గూటికి కీలక నేతల చేరిక...

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 26(వార్త వేదిక సూర్య ):**



దేవరకద్ర నియోజకవర్గంలోని కనిమెట్ట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ సర్పంచ్ భర్త గాధం పరమేష్, వైస్ ఎంపీపీ వాకిటి బాలరాజు, మాజీ ఉపసర్పంచ్ ముంత పర్వతాలు, మాజీ వార్డు సభ్యులు వాకిటి పరశురామ్, మొల్ల ఖాసీం, గానీ రామారెడ్డి, పేరి శేఖర్ రెడ్డి తదితరులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు చేరుతున్నాయని, ప్రజాపాలనపై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అలాగే దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మదనాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్, డీసీసీ జిల్లా కార్యదర్శి పాపయ్య గారి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగారపు బీచుపల్లి, చర్లపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, కనిమెట్ట గ్రామ పార్టీ అధ్యక్షుడు నరుకుల యాదగిరి, గ్రామ కార్యదర్శి మంద కన్నయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుడికిల నాగేశ్వరరెడ్డి, గుండ్రాతి సాయిల్ గౌడ్, గుండ్రాతి కృష్ణయ్య గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బర్మల రవి తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి: సివిఎంసి..

### బాధితులకు సత్వర న్యాయం, పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్...

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 26 (వార్త వేదిక సూర్య ):**



ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు బలహీనంగా ఉందని, ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా సిటిజన్స్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (సీవీఎంసీ) డిమాండ్ చేసింది.

గండీడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన సీవీఎంసీ సమావేశంలో దళిత, ఆదివాసీ ప్రజాసంఘాల ప్రతినిధులు, న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొని అట్రాసిటీ చట్టం అమలుపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా సిటిజన్స్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ కన్వీనర్ అడ్వకేట్ ఈ. రాములు మాట్లాడుతూ, అట్రాసిటీ చట్టం, దాని నిబంధనల్లో మార్పులు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, చట్టం అసలు స్ఫూర్తిని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. చట్ట నిబంధనలకు సంబంధించిన తమ సవరణల సూచనలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీకి సమర్పిస్తామని తెలిపారు.

అట్రాసిటీ బాధితులకు చట్టం పూర్తి రక్షణ కల్పించేలా మండల స్థాయి సీవీఎంసీలు సమర్థవంతంగా పనిచేయాలని సమావేశం అభిప్రాయపడింది. అట్రాసిటీ కేసుల్లో సీఆర్పీసీ 41ఏ నోటీసులు జారీ చేయకుండా నిందితులను రిమాండ్‌కు పంపించేలా చర్యలు తీసుకోవాలని కోరింది.

అలాగే ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను సంవత్సరానికి రెండుసార్లు, జిల్లా, రెవెన్యూ డివిజన్ స్థాయి కమిటీ సమావేశాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా నిర్వహించాలని తీర్మానించింది. బాధితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని ఏడు రోజుల్లో అందజేయడం, ప్రత్యేక కోర్టుల్లో శాశ్వత స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించడం, బాధితులు, సాక్షులకు విచారణ సమయంలో ప్రయాణ, వేతన భత్యాలు చెల్లించడం, ప్రతి జిల్లాలో స్పెషల్ అధికారులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరింది.

ఈ సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ సి. ఆనంద్, మద్దూరి భీమమ్మ, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కప్లాపూర్ ఆశన్న, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల బోరు కృష్ణయ్య, మండల కోఆర్డినేటర్ చిన్నయ్య, మండల కన్వీనర్ వివేకానంద్, హస్నాబాద్ వెంకటయ్య, కర్రె మహేందర్, గోపికృష్ణ, కర్రె మల్లేష్, హనుమయ్య, కొప్పుల నరసయ్య, హస్నాబాద్ చంద్రయ్య, చిట్లపల్లి మల్కయ్య, బాలయ్య, అమృతమ్మ, బాలకిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 68 || సోమవారం || జులై 27, 2026




# ఘనంగా బోనాల ఉత్సవాలు



**భువనగిరి టౌన్ జూలై 26, వార్త వేదిక సూర్య**
భువనగిరి పట్టణంలోని మీనా నగర్‌లో ఆషాఢ మాసం సందర్భంగా కుమ్మరి కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ పాల్గొన్నారు.ప్రతి సంవత్సరం సంప్రదాయంగా నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాల్లో భాగంగా పోచమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగ ఉట్కూరి అశోక్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లిని ప్రార్థించారు.ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక భారతీయ జనతా పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ బండారు స్వర్ణలత మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం స్థానిక నాయకులు కొలిచెలిమ మల్లిఖార్జున్, తాడూరి రాజ్ కుమార్ రాకేష్ మరికొండ కృష్ణ తాడూరి బాలశంకర్ తాడూరి కిరణ్ తాడూరు రాకేష్ తాడూరి మధుబాబు తాడూరి కళ్యాణ్ మరికొండ నరసింహ తాడూరి హరి చిన్నగారి మహేష్ మరికొండ జాంగిర్ జరిపోతుల భరత్ తాడూరు శ్రీనివాస్ మణి తేజ తాడూరి తాడూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే కు వినతి



**మోత్కూరు, జూలై ( వార్త వేదిక సూర్య):** గత 2023 ఎన్నికల ముందు దళితుల అభివృద్ధి సంక్షేమానికై అప్పటి ప్రభుత్వం ఒక్కొక్క లబ్ధిదారునికి 3 లక్షల రూపాయలు బ్యాంక్ ఖాతాలో వేసినప్పటికీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో జిల్లా కలెక్టర్లు బ్యాంకు ఖాతాలను ఫ్రీజింగ్ లో పెట్టారని ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని దళిత బంధు లబ్ధిదారులు, ఓయూ జేఏసీ నేత డాక్టర్ బుషిపాక గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఈ మేరకు దళిత బంధు లబ్ధిదారులతో కలిసి ఆదివారం హైదరాబాద్ లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కు ఆయన నివాసంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా ఈ డబ్బులు కలెక్టర్ ఫ్రీజింగ్ పెట్టడం వల్ల తాము రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన సంక్షేమ పథకాలలో ఏ పథకానికి నోచుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిధులపై 28బి01బి2025 న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఎండి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆర్డినెన్స్ ఇచ్చారని కానీ... యాదాద్రి జిల్లాలో మాత్రం ఈ పథకం నిధులు ఆపేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ నిధులు విడుదల చేసే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరగా రెండు రోజులలో సంబంధిత మంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కార అయ్యేవిధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చినట్లు గణేష్ తెలిపారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో దళిత బంధు లబ్ధిదారులు జిల్లా శివాజీ, జక్కుల గిరిబాబు, ఉప్పల సైదులు,చేడే సైదులు, శ్రీరామ్ ప్రదీప్,విజయ్ వేముల మహేష్ ఎడ్ల హరీష్ తదితరులు ఉన్నారు.

# ప్రజా ప్రతినిదుల మధ్య చిచ్చు పెట్టే వాఖ్యాలు తగదు



**మోత్కూరు, జూలై 26 ( వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, కోమటి రెడ్డి బ్రదర్స్ ల మధ్య ప్రోటోకాల్ విషయంలో జరుగుతున్న పంచాయతీని కొంతమంది కాంగ్రెస్ సెల్ నాయకులు స్వార్ధపరులుగా వ్యవహరించి ప్రజాప్రతినిధుల మధ్య అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కూరెళ్ళ శ్రీరాములు అన్నారు. ఆదివారం ఆయన మోత్కూరులో ఆ పార్టీ నాయకులతో కలిసి విలేఖరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే సామేల్ ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న సామేల్ కు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మధ్య విభేదాలు సృష్టించి కాంగ్రెస్ కార్యకర్తల అయోమయానికి గురి చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఓక కుటుంబంలో అన్నదమ్ముల మధ్య మనస్పర్ధలు ఉంటాయని, దానికి కొంతమంది సామేల్ కు కోమటిరెడ్డి బ్రదర్స్ లకు క్షమాపణలు చెప్పాలని కోరడం సిగ్గుచేటు అన్నారు.దళిత బంధు నిధులు విషయంలో ఎమ్మెల్యే చర్చ చేసే వాళ్ళు కాంగ్రెస్ కార్యకర్తలా బిఆర్ఎస్ కార్యకర్తలా తేల్చుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు బోడ బాబురావు, మండల కాంగ్రెస్ నాయకులు ఎడ్ల భగవంత్,పల్లెర్ల భాస్కర్, నకిరే కంటి రామ నర్సయ్య ,కూరెళ్ల నరేష్,మెంట యాదగిరి, కళ్లెం కృష్ణ, పర్రెపాటి అశోక్,జంగ నాగయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మోత్కూరు, జూలై 26 ( వార్త వేదిక సూర్య):**
మోత్కూరు వివేకానంద విద్యా మందిర్ 2003బిబి2004 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం హైదరాబాద్ లోని అన్నోజిగూడ ఇషికా గ్రాండ్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అప్పటి ఉపాధ్యాయుల బోధన, నేర్పించిన క్రమశిక్షణతోనే నేడు వివిధ మంచి స్థానాలలో ఉన్నట్లు తెలిపారు. నాటి ఉపాధ్యాయుల మార్గదర్శకమే ఆదర్శనీయమని అన్నారు. అనంతరం ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించారు. అంతకుముందు పాఠశాల వ్యవస్థాపకులు దివంగత నాగవెల్లి నాగభూషణం నాగవెల్లి రఘుమోహన్ లకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం బి ఆనంద్, సిహెచ్ మల్లేశం, ఎస్ రామచంద్రు, వెంకటేశ్వర్లు, కె ముత్యాలు, బి రాములు, రమేష్, ఎం వెంకన్న, మల్లయ్య, వెంకట్ రెడ్డి, మాధవరామ్,భార్గవ్ రామ్, నాగవెల్లి రాజ్యలక్ష్మి, కుబ్రాబి, కవిత, జ్యోతి, శ్రీలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రమైక జీవులకే శ్రమశక్తి అవార్డు ప్రధానం



**మోత్కూరు, జూలై 26 ( వార్త వేదిక సూర్య);** రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజలు యువకులు, నామమాం
త్రంగా చదువుకొని, వారు ఎంచుకున్న రంగంలో ఎంతో మందికి ఉపాధి కల్పించే శ్రామిక నిపుణులకే శ్రమ శక్తి అవార్డు ఇవ్వడం అభినందనీయమని ప్రముఖ తెలంగాణ రచయిత, గాయకుడు గిద్దె రామ నర్సయ్య అన్నారు. మోత్కూరుకు చెందిన ప్రముఖ సినీ గేయ రచయిత అభినందన శ్రీనివాస్ తండ్రి దొంతోజు బ్రహ్మాచారి అవార్డు ప్రధాన కార్యక్రమం ఆదివారం సాయంత్రం మోత్కూరులో జరిగింది ఈ కార్యక్రమానికి .రామ నర్సయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బ్రహ్మాచారి నామమాత్రంగా చదువుకున్నప్పటికీ ఇంజనీర్లకు అంతుచిక్కని మెకానిజంలో ఎన్నో మెలకువలతో ,అనేక నిర్మాణాలు చేసినట్టువంటి ప్రతిభాశాలి అని పేర్కొన్నారు. ఆయన స్మారకర్థం ప్రతి సంవత్సరం మెకానిజం లో ఎంతో ప్రతిభ కనబరిచి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నటువంటి ప్రతిభావంతులను ఎంపిక చేసే అవార్డును కుమారుడు శ్రీనివాస్ తండ్రి గుర్తింపుగా ఇవ్వడం గొప్ప విషయమన్నారు. అనంతరం బారాస రాష్ట్ర నాయకుడు నేవూరి ధర్మేందర్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి లు మాట్లాడుతూ అభినయ శ్రీనివాస్ తన తండ్రి బ్రహ్మాచారి స్మారక అర్థం ఏటా ఇస్తున్నటువంటి ఈ శ్రమశక్తి అవార్డు ఎంతో మందికి స్ఫూర్తినిస్తుందని,ఇది నిరంతరంగా కొనసాగాలని కోరారు. తల్లిదండ్రులను దూరం చేసుకుంటున్న నేటి రోజుల్లో అభినయ శ్రీనివాస్ తన తండ్రి స్మారక అర్థం చేస్తున్న ఈ ప్రయత్నాన్ని అభినందించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ చిక్కడపల్లి కి చెందిన యూనిక్ మారుతి సర్వీసెస్ అధినేత, ఎంతో పేరు గడించిన మెకానిక్ మహమ్మద్ అబ్దుల్ జబ్బార్ కు దొంతోజు బ్రహ్మాచారి స్మారక శ్రమశక్తి అవార్డును అందజేశారు ఈ కార్యక్రమానికి సుత్తోజు మల్లేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ ,ఆయన సోదరుడు రాజు, ప్రజాభారతి అధ్యక్షుడు బి హనుమంతు పూర్వ అధ్యక్ష కార్యదర్శులు దేవినేని అరవింద నాయుడు తొర్ర ఉప్పలయ్య, బారాస నాయకులు కే ప్రభాకర్ రెడ్డి జంగ శ్రీనివాస్ మర్రి అనిల్ కుమార్ ప్రజాభారతి ప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు.

# కొండాపూర్ సర్పంచ్ కొప్పుల వెంకట్ రెడ్డికి 'ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డు'

- బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రదానం
- హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన 19వ జాతీయ సదస్సు
- హర్షం వ్యక్తం చేస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు, గ్రామస్తులు



**మోటకొండూరు, జూలై 26(వార్త వేధిక సూర్య):-**
సామాజిక సేవ, గ్రామాభివృద్ధిలో విశేష కృషి చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, మోటకొండూరు మండల కొండాపూర్ గ్రామ సర్పంచ్ కొప్పుల వెంకట్ రెడ్డి అరుదైన ఘనత సాధించారు. ఆయన సేవలను గుర్తించిన 'బహుజన సాహిత్య అకాడమీ ఆయనను ప్రతిష్టాత్మక ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డు -- 2026' తో ఘనంగా సత్కరించింది.ఆదివారం (జూలై 26న) హైదరాబాద్‌లో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో 'బహుజన రచయితల 19వ జాతీయ సదస్సు' వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు. సుబ్రహ్మణ్యన్ తదితరుల చేతుల మీదుగా కొప్పుల వెంకట్ రెడ్డి ఈ జాతీయ అవార్డును, ధృవీకరణ పత్రాన్ని (సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్) అందుకున్నారు.సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, గ్రామ అభివృద్ధికి వెంకట్ రెడ్డి అంకితభావంతో చేస్తున్న నిరంతర కృషికి దక్కిన గుర్తింపు ఇది అని నిర్వాహకులు ఈ సందర్భంగా కొనియాడారు. జాతీయ స్థాయిలో ఉత్తమ సర్పంచ్ అవార్డును దక్కించుకున్న కొప్పుల వెంకట్ రెడ్డికి పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, కొండాపూర్ గ్రామస్తులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# ఎస్ఐ లక్ష్మీనారాయణకు చేనేత సహకార సంఘం సన్మానం



**ఆత్మకూరు (ఎం), జూలై 26 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లక్ష్మీనారాయణను పల్లెర్ల చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం ఆధ్వర్యంలో ఎస్ఐని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పల్లెర్ల చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం, కార్యదర్శి గుర్రం శ్రీనివాస్, కోశాధికారి సాయిని పురుషోత్తం, సంఘం డైరెక్టర్లు గుర్రం మల్లేష్, వట్నాల వెంకటేష్, రాపోలు శ్వేత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల బకాయి బిజెపి లడాయి

- పోస్టర్ రిలీజ్ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్




**భువనగిరి టౌన్ జూలై 26, వార్త వేదిక సూర్య** :భువనగిరి టౌన్ భారతీయ జనతా పార్టీ దయ్యాల కుమారస్వామి ఆధ్వర్యంలో ఫీజు బకాయిలు బీజేపీ లడాయి ప్రోగ్రాం పోస్టర్ ఆవిష్కరణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ లోకి రాకముందు ప్రతి నిరుద్యోగి ఉద్యోగం ఇస్తామని మోసం చేసి గద్దెనెక్కి ఉద్యోగాలు ఇవ్వక పీజు రియంబర్స్మెంట్ చెల్లించక 40 లక్షల మంది విద్యార్థులు ఉద్యోగాలు లేక కాలేజీ యజమాని సర్టిఫికెట్లు ఇవ్వక రోడ్డున పడే పరిస్థితి వచ్చింది ఇప్పటికైనా 15 వేల కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం బీజేవైఎం మాజీ అధ్యక్షులు పట్నం కాపిల్ గిరిజన మోర్చా అధ్యక్షులు కిషన్ నాయక్ ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి బీజేవైఎం నాయకులు ముక్కెర్ల గణేష్ యాదవ్ చేర్యాల శంకర్ సాయి ప్రసాద్ చైతన్య బుచ్చిబాబు శివ







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**